# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 05, ఏప్రిల్ 2023 16 పేజీలు





## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసిం హస్వామి నిత్యకళ్యాణంను

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 42





# అంతటా.. అలర్ట్

అధికారుల ముమ్మర తనిఖీలు

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం నడుస్తోంది. పేపర్ ఏదైనా.. అది పోటీ పరీక్షలైనా, పబ్లిక్ పరీక్ష అయినా ప్రశ్నపత్రం లీక్ అయి తీరాల్సిందే అన్నట్లు పరిస్థితి కొనసాగుతోంది. ఇటీవల టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్న పత్రాల లీకేజీ సృష్టించిన సంచలనం ఇంకా కొనసాగుతుండగానే టెన్త్ పరీక్షలు ప్రారంభమైన తొలిరోజు నుంచి ప్రశ్న పత్రాల లీకేజీ మొదలైంది. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలో కొనసాతున్న పదోతరగతి పరీక్షలను కట్టుదిట్టమైన భద్రత మధ్య కొనసాగిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేసి విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తున్నారు. నడిగూడెం, ప్రభాతవార్త


వివరాలు 2 లో..







# గుంతల రోడ్లతో తప్పని తిప్పలు

అతుకుల బొంతలు..

గతుకుల రోడ్లు

కోట్ల రూపాయలు మంజూరైన ముందుకు రాని గుత్తేదారులు

ముందుకు సాగని అభివృద్ధి పనులు

గుండాల ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని బీటీ రోడ్లన్నీ అతుకుల బొంతలు.. గతుకుల రోడ్లుగా మారాయి. ప్రభుత్వం దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని ఏటా కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్న ఆచం ణలో అధికారులు మాత్రం పనులను వేగ వంతం చేయడంలో నిర్లక్ష్యం చూపు తున్నారని ఆ రోపణలు ఉ న్నాయి. ఇదిలా ఉంటే



ఇటీవల ఆలేరు నియోజకవర్గంలో దెబ్బతిన్న బీటీ రోడ్లను పక్కరోడ్లుగా తీర్చిదిద్దడానికి 22 పనులకు గాను సుమారుగా రూ.4079.06 లక్షలను మంజూరు చేసింది. ఇందులో


2 లో..





## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి డాక్టర్లను కోరారు. మంగళవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

: కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

పదవ తరగతిపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్, అదనపు కలెక్టర్లు


2లో...


ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్‌లో చైతన్య హైస్కూల్, కనగల్ మండలం టిఎస్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, టాయిలేట్‌లు, విద్యుత్, ఫర్నీచర్ ఇతర సౌకర్యాలు ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా



## 20 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

జిల్లాల కోసం గంజాయి అక్రమ రవాణాకు దిగిన లారీ డ్రైవర్లు

గంజాయి అక్రమ వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతాం

ఎస్పీ రాజేంద్రప్రసాద్

# అంతటా అలర్ట్

(మొదటి పేజీ తరువాయి..)

పరీక్షా పేపర్ల లీకేజి పరంపర కొనసాగుతుంది.

మార్చి నెలలో టిఎస్‌పిఎస్‌సి పరీక్షా ప్రశ్నాపత్రాలు లీకైన విషయం బయటకు పొక్కడంతో ఒకవైపు విచారణ కొనసాగుతుంది. మరో వైపు ప్రతిపక్ష పార్టీల ఆందోళనలు మిన్నంటాయి. నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అందుకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీల ఆందోళనలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గ్రూప్స్ పరీక్షలను ప్రభుత్వం రద్దు చేసి విచారణ జరుపుతుంది. సమస్య కొలిక్కి రాక ముందే వికారాబాద్ జిల్లా తాండూరులో పదవ తరగతి తెలుగు ప్రశ్నాపత్రం వాట్సాప్ గ్రూప్‌ల్లో చక్కర్లు కొడుతూ లీకైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో విద్యార్థి లోకం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రాజకీయ పక్షాలు, విద్యార్థి సంఘాల నాయకులు, స్కూల్ ఎడ్యుకేషన్ ముందు ఆందోళనకు దిగారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ ఆందోళన చేపట్టిన ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి కేసులు కూడా పెట్టారు. సమస్యను సీరియస్‌గా తీసుకున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు సదరు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ప్రశ్నాపత్రాన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో పంపడానికి కారకులైన ఇద్దరు ఇన్విజిలేటర్లను సస్పెండ్ చేశారు. పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో పరీక్షల పకడ్బందీ నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో మంగళవారం జరిగిన హిందీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ ఫోర్స్ పెంచారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద ముగ్గురు విఆర్‌ఎలను నియమించారు. జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. ఉదయం 8 గంటలకే విఆర్‌ఎలు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇన్విజిలేటర్లు ఎవరిని కూడా మొబైల్స్‌ను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లనివ్వకుండా నివారించారు. మహిళా విఆర్‌ఎలు మహిళా ఇన్విజిలేటర్లను తనిఖీ చేశారు. పలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సైతం పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో అక్కడ పనిచేసే ఉపాధ్యాయులను తనిఖీ చేశారు. మొబైల్స్‌ను అనుమతించలేదు. పరీక్షా కేంద్రాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు ఇదే పద్దతిని కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించే విఆర్‌ఎలకు టిఎ, డిఎలు కూడా ఇవ్వనున్నట్లు కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆయా మండలాల తహసీల్దార్లు కూడా ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఎస్ఐలు ఆయా మండలాల పరిధిలోని పరీక్షా కేంద్రాలను మంగళవారం తనిఖీ చేసి నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల ముందు ఎవరినీ తిరగనివ్వలేదు. జీరాక్స్ సెంటర్లను మూసివేయించారు. తెలుగు పరీక్షా ప్రశ్నాపత్రం వాట్సాప్ ద్వారా లీకవడంతో ఒక్కసారిగా విద్యాశాఖ అధికారులు, అధికార యంత్రాంగం అలర్ట్ అయింది. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపి నష్టపోకుండా ఉండేందుకు పకడ్బందీ కార్యచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేశారు.

తాండూరులో జరిగిన సంఘటన ఇన్విజిలేటర్లను ఆందోళనకు గురి చేసింది. అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోకపోతే ఉద్యోగాలకు ఎసరొస్తదని భావించిన ఇన్విజిలేటర్లు అప్రమత్తమయ్యారు. వరంగల్ జిల్లాలో హిందీ ప్రశ్నాపత్రం వాట్సప్‌ల ద్వారా లీకైన విషయాన్ని ఆ జిల్లా అధికారులు గుర్తించడంతో చర్చనీయాంశమైంది. రాజకీయ పక్షాల్లో, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో చర్చ కొనసాగుతుంది. మరోసారి రాజకీయ పక్షాలు ఆందోళనలు చేపట్టారు. విచాంర జరిపి అందుకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీస్, విద్యాశాఖ అధికారులు హామీ ఇచ్చారు. ఈ నెల 6న ఇంగ్లీష్ పరీక్షను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

ఇదిలా ఉండగా మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు జిల్లాలోని 69 పరీక్షా కేంద్రాల్లో 12,208 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 12174 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో అశోక్ తెలిపారు. 34 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. నలుగురు ప్రైవేట్ విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారన్నారు. కలెక్టర్ వెంకట్రావ్, జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా స్థాయి పర్యవేక్షకులు రమణకుమార్, నాలుగు స్క్వాడ్ బృందాలు 40 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించినట్లు డీఈవో అశోక్ తెలిపారు.

# గుంతల రోడ్లతో తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి..)



12 పనులకు రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో కోట్లాది రూపాయలు మంజూరు అవుతున్న అధ్వానంగా మారాల రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఫలితంగా అధ్వానంగా మారిన రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితినెలకొన్నది. ఇదిలా ఉంటే రాయగిరి నుంచి మోత్కూర్ వచ్చే బీటు రోడ్డు 27 కిలోమీటర్ల నుంచి 32 కిలోమీటర్ వరకు పక్క బీటీ రోడ్లుగా మార్చేందుకు సుమారుగా 230 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇట్టిపనులను ప్రారంభించడానికి గుత్తేదారుల నుంచి రెండు పర్యాయాలు టెండర్లను పిలిచిన ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో పనుల ప్రారంభానికి నోచుకోలేదు. అలాగే గుండాల మండలం వెల్మ జాల గ్రామం నుంచి బురుజిబావి గ్రామానికి వెళ్లే రోడ్డు మరమత్తులకు సుమారుగా రూ.90లక్షలు నిధులు మంజూరి అయినప్పటికీ పనులు చేయడానికి గుత్తేదారుల నుంచి 3 సార్లు టెండర్లు పిలిచిన ఒక్కరు ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. అలాగే సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మారిపడగ మీదుగా జనగామ ఎస్‌జె రోడ్ వరకు రోడ్డు మరమ్మతుల గాను సుమారుగా 117 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారుల నుంచి మూడు సార్ల టెండర్లు పిలిచిన ఒక్కరు ముందుకు రాకపోవడంతో అధికారులు ఏమి చేయలేని నిస్సాయక స్థితిలో ఉన్నారు. అలాగే గుండాల నుంచి వయా గంగాపురం మీదిగా సూర్యాపేట, జనగామ క్రాస్‌రోడ్ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు సుమారుగా రూ.134.40లక్షల నిధులు మంజూరు అయ్యాయి. యాదద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలో ఐదు పనులు చేపట్టేందుకు సుమారుగా 1288.70లక్షల నిధులు మంజూరి అయ్యాయి. ఇందులో రెండు పనులకు మూడు సార్లు టెండర్లు పిలిచిన గుత్తేదారులు ముందుకు రావడం లేదు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గంలో 2 పనులు చేపట్టేందుకు సుమారు 800లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అలాగే మునుగోడు నియోజకవర్గం మూడు రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టేందుకు సుమారుగా 435.20లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులు సైతం ప్రారంభం చేయాల్సి ఉంది. భువనగిరి నియోజకవర్గం పరిధిలో 16 పనులు చేపట్టేందుకు సుమారుగా 3252.90లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అందులో ఐదు పనులకు రెండు, మూడు సార్లు గుత్తేదారుల నుంచి టెండర్లు పిలిచిన ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఫలితంగా నెలల తరబడి అధ్వానంగా మారిన మరమ్మతులు నోచుకోకపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జామ చెట్ల బావి క్రాస్‌రోడ్ నుంచి తుర్కల శాపురం వరకు వెళ్లే రోడ్డు, సీతారాంపురం నుంచి వయా వెల్మజాల మీదిగా కోమ్మాయిపల్లికి వెళ్లేరోడ్డు, జామ చెట్లబావి క్రాస్ నుంచి అంబాల వరకు, బండకొత్తపల్లి నుంచి సూర్యాపేట జనగాం రోడ్డు వరకు వెళ్లే బీటీ రోడ్లన్నీ అధ్వానంగా మారి ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. టెండర్లు పిలిచిన లైసెన్స్ కలిగిన గుత్తేదారులు ఎందుకు ముందుకు రావడం లేదని పలువురు కాంట్రాక్టర్లను ప్రభాతవార్త వాకబ్ చేయగా చేసిన పనులకే ఏళ్ళ తరబడి నుండి బిల్లులు రాకపోతే తాము ఏలా పనులు చేయగలుగుతామని, పేర్లు వెల్లడించడానికి నిరాకరించిన గుత్తే దారులు అభిప్రా యపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని గతుకుల రోడ్ల రూపురేఖలు మార్చేందుకు ప్రభు త్వం మంజూరు చేసిన రూ.కోట్ల నిధులతో పను లను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇన్విజిలెటర్‌లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సందీప్ పాఠశాలలో ఏర్పాటు పదవతరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అకస్మికంగా తనిఖీ చేశారు. వేములపల్లి మండల కేంద్రంలో మోడల్ హైస్కూలో తిప్పర్తి మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు వుండేలా చూడాలని ఆదేశించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులను వైద్యులే పరిరక్షించాలని రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన సేవలు అందించాలన్నారు. మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అమలవుతున్న గర్భిణీల సేవలతో పాటు ప్రసూతి సేవలపై నేరుగా ఉదాహారణకు నకిరేకల్ మండలం నరసింహాపురం గ్రామ నుండి వచ్చిన గర్భిణి స్త్రీ కందికట్ల ధనలక్ష్మితో మాట్లాడారు. ఆమెకు అందించిన సేవలు పరీక్షల వివరాలు స్కానింగ్ రిపోర్టుల గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీ అయిన మహిళకు విధిగా కేసిఆర్ కిట్టును అందజేయాలని ఆమె అన్నారు. లేబర్ వార్డును డాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఆరోగ్య మహిళా సేవల కింద వైద్య పరీక్షలు వివరాలను, అలాగే సాధారణ రోజులలో ఓపి ఎలా ఉన్నది. ప్రస్తుతం ఎలా ఉందని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, రిజిస్ట్రేషన్, గైనిక్ ఓపి, కేసిఆర్ కిట్ స్టోర్‌రూమ్, ల్యాబ్ మొదలగునవి పరిశీలించారు. అంతకుముందు నకిరేకల్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, డిఎంఅండ్ హెచ్‌ఓ కొండల్‌రావు, డిసిహెచ్‌ఎస్ మాతృ, హాస్పిటల్ సూపరింటెండెంట్ లచ్చు నాయక్, కమీషనర్ కార్యాలయం నుండి జెడి పద్మజా, ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్, ఆరోగ్య మహిళా స్టేట్ కోఆర్డినేటర్ జగన్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోమంగళవారంప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. 20 లక్షల విలువైన 117 కెజిల గంజాయి స్వాధీనం

కోదాడ రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



అక్రమ గంజాయి వ్యాపారంపై జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో రాజమండ్రి నుండి ఇండికా కారులో గంజాయి రవాణా చేస్తూ మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద రూరల్ పోలీసులకు పట్టుబడ్డ నేరస్తులను వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సల్మాన్, అరుణ్ అనే ఇద్దరు లారీ డ్రైవర్లు సంపాదిస్తున్న డబ్బులు జల్సాలకు సరిపోక చేపల లోడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి వెళ్లినప్పుడు చిరంజీవి అనే వ్యక్తి ద్వారా అక్రమ గంజాయి రవాణా వ్యాపారానికి ఒప్పుకున్నట్లు తెలిపారు. కాగా ఇద్దరు నిందితులు ఈ నెల 3వ తేదీన రాజమండ్రిలో చిరంజీవి వద్ద సుమారు రూ. 20 లక్షల విలువైన 117 కెజిలు గల 63 ప్యాకెట్ల గంజాయిని కారులో సీటు కింద, కారు వెనుక పెట్టెల్లో రాజమండ్రి నుండి ముంబైకు రవాణా చేసేందుకు రూ. 12 వేలకు ఒప్పుకుని బయలుదేరారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద చెక్ పోస్టును చూసి కారు వదిలి పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకుని స్టేషన్‌కు తరలించి విచారించారు. వారి వద్ద నుండి రూ. 20 లక్షల విలువ గల గంజాయి, ఇండికా కారు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయి నేరస్తులను పట్టుకున్న పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, రూరల్ సీఐ పిఎన్‌డి ప్రసాద్, పట్టణ సిఐ శివశంకర్, రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్, చిలుకూరు ఎస్ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుళ్లు సమ్మద్, హమీద్, సిబ్బంది నిరంజన్, ఉపేందర్, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రూరల్ సీఐ, ఎస్ఐ, సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం

*మునగాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



తపాలా శాఖ అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మునగాల సబ్ పోస్టుమాస్టర్ సిహెచ్. జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని పోస్టల్ కార్యాలయంలో ఆమె మాట్లా డుతూ తపాలా శాఖలో మూడు నెలల కాలానికి వడ్డీ రేట్లు పెరిగాయని, మహిళల కోసం ప్రత్యేకంగా వచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో రెండు సంవత్సరాల కాలపరిమితితో అధిక వడ్డీ లభించ నుందన్నారు. చిన్నారులకు సైతం సంరక్షకుల సహాయంతో ఖాతాను తీసు కోవచ్చని గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌లు అందించేందుకు గ్రామీణ తపాలా జీవిత భీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా గతంలో ఉద్యోగులకు మాత్రమే అవకాశం కల్పించే పోస్టల్ లైఫ్ ఇన్సూ్యరెన్స్ పథకాన్ని మరింత విస్తృత పరిచేందుకు గాను ఏదైనా డిగ్రీ కలిగిన యువతీ యువకులకు పోస్టల్ లైఫ్ ఇన్సూ్యరెన్స్ అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజలు తపాలా శాఖ అంది స్తున్న అధిక వడ్డీ ప్రత్యేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇతర పూర్తి వివరాలకు స్థానిక తపాలా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

*నడిగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పదవ తరగతి పరీక్షా కేంద్రా లను అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులు హాజరైనట్లు, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 179 మంది విద్యార్థులకు గాను 178 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఆర్డీవో కిషోర్‌కుమార్, సీఐ ఆంజనేయులు, తహసీల్దార్ నాగేశ్వరరావు, మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, ఎంఈవో సలీం షరీఫ్, ఫ్లయింగ్ సా క్వాడ్ బృందం తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఎంత విద్యారన్థులు హాజరయ్యారో తెలుసుకున్నారు. పలు చోట్ల వాట్స ప్‌లలో ప్రశ్నాపత్రాలు లీకవుతుండడంతో అధికార యంత్రాంగం తగిన జాగ్రత్తలు చేపట్టింది. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు శోభన్‌బాబు, వెంకటయ్య, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు నాగరాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం

*అనంతగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యమని డాక్టర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 57 రకాల పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. అనంతరం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సంతాన లేమి, విటమిన్ల లోపం, మూలకాల లోపం, నెలసరి సమస్యలు, అధిక బరువుతో భాదపడుట వంటి సమస్యలకు ప్రత్యేకంగా వైద్యం చేయనున్నట్లు ఆమె తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలకు ప్రత్యేకంగా రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ శాతం తక్కువగా ఉంటే ఐరన్ ఇంజెక్షన్లు ఇస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ఆరోగ్య మహిళ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగమౌనపిక, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*అనంతగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల పరిధిలోని త్రిపురవరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 109 మంది విద్యార్థులకు గాను మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు 109 మంది విద్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

రైతులు పండించిన యాసంగి పంట కోతలు ప్రారంభించి నేటికీ 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మంగళవారం రైతులు తమ్మర వద్ద కోదాడ - ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ తాము గత 16 రోజుల క్రితం కలెక్టర్‌కు, సంబం ధిత అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతిపత్రాలు ఇచ్చామని, నేటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకుని



నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలో రైతులు 60-70 శాతం వరకు దొడ్డు రకం ధాన్యం పండించారని, గత 15 రోజులుగా ధాన్యాన్ని ఆరబోసి రైతులు కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారని సంబంధిత అధికారులను సంప్రదిస్తే వారి నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో చేసేదేమీ లేక రైతులంతా కలిసి రోడ్డుపై ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కాగా ధర్నా వద్దకు పోలీసులు చేరుకుని రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కమతం వెంకటేశ్వరరావు, తమ్మినేని బాబు, కనగాల కొండయ్య, గిరి, సుబ్బారావు, కిరణ్‌రెడ్డి, కమతం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంట్ తొలగింపును అడ్డుకున్న గ్రామస్తులు

*నడిగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

మండలంలోని కాగితరామచంద్రాపురం ఎన్నెస్పీ కాలువ సమీపంలో నిర్మించిన కంకర తయారీ ప్లాంట్‌ను తొలగిస్తున్న నేపథ్యంలో మంగళవారం పలువురు గ్రామస్తులు అడ్డుకున్నారు. సాగర్ ఎడమ కాలువ నిర్మాణ సమయంలో సదరు ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఆ తరువాత కొంత కాలానికి ఒక కాంట్రాక్టర్ ముందుకు వచ్చి ప్లాంట్‌ను తీసుకునేందుకు టెండర్ వేశారు. కానీ తీసుకెళ్లకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ప్లాంట్‌కు సంబంధించిన ఇనుము తుప్పు పట్టింది. ఆ పక్కనే స్మశాన వాటిక నిర్మాణాన్ని చేపట్టారు. ప్రహరీగోడ నిర్మాణానికి సదరు ప్లాంట్ అడ్డ రావడంతో సర్పంచ్ ప్లాంట్ తొలగింపుకు చర్యలు చేపట్టడంతో పలువురు గ్రామస్తులు అడ్డుకున్నారు.



గతంలో సర్పంచ్ ప్లాంట్ తొలగింపుకు అనుమతి ఇవ్వాలని ఎన్నెస్పీ డీఈకు విన్నవించారు. స్పందించకపోవడంతో స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణం నిలిచిపోయింది. ఒకవైపు మండల పరిషత్ అధికారులు, స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మించాలని సర్పంచ్‌కు నోటీస్ జారీ చేశారు. దీంతో కంకర తయారీ ప్లాంట్‌ను తొలగించేందుకు చర్యలు చేపట్టగా గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో తొలగింపు పనులు నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న ఎన్నెస్పీ డీఈ ఆనంద్, ఎంపీడీవో యర్రయ్య సదరు ప్లాంట్‌ను పరిశీలించారు. అనుమతి నిమిత్తం ఎన్నెస్పీ ఉన్నతాధికారులకు విన్నవించినట్లు డీఈ ఆనంద్ విలేకరులకు తెలిపారు. ఉన్నతాధికారుల నుండి అనుమతి రాగానే తొలగించుకునే అవకాశం ఉంటుందని అంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆనంద్ సూచించారు.

## మొక్కలు నాటేందుకు స్థలాల పరిశీలన

*నడిగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం జిల్లా ఫారెస్ట్ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్ తెలంగాణకు హరితహారం కార్య క్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు స్థలాలను పరిశీలించారు. పలు చోట్ల స్థలాలను గుర్తించారు. మొక్కలు బాగా పెంచి హరితహారంలో ఆశిం చిన స్థాయిలో నాటాలని అటవీ శాతాన్ని పెంచాలని ఆయన సూచించారు. కార్యదర్శులతో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. గ్రామాల్లో నర్సరీలను పరిశీలించి మొక్కల పెంపకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక కెజిబివిను తనిఖీ చేశారు. మెను అమలు, విద్యార్థుల సౌకర్యాల కల్పనపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఏపీవో నగేష్, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

*మునగాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్న మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ తెలిపారు. మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 129 మంది విద్యార్థులకు గాను రెండవ రోజు జరిగిన హిందీ పరీక్షకు 129 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

*మునగాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి మే 14 వరకు బిజెపికో హటావో దేశ్ కా బచావో పేరుతో దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజక వర్గాల్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని గణపవరం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యక్రమ పోస్టర్లను ఆయన సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లో జరిగే ప్రారంభ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శులు కె. నారాయణ, అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. మే 14న కొత్తగూడెం పట్టణంలో నిర్వహించే ముగింపు సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, రాజ్యసభ సభ్యులు బినయ్ విశ్వం, కేరళ రాష్ట్ర మంత్రి కె. రాజన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# బిజెపి, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)*

అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల్దూరి సుధాకర్ రావు ఆధ్వర్యంలో 30వ వార్డులో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన అనంతరం నాగార్జున బ్యాంకు వద్ద, పెరిక హాస్టల్ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ప్రజలు విసుగు చెందారని, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశేష స్పందన వచ్చిందన్నారు. ఈ సారి కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబి



స్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, తోట శ్రీను, చామర్తి బ్రహ్మం, యాకోబు, పిడతల శ్రీను, సైదుబాబు, గట్ల గౌతం, ఏసు, సంపెట రవి, వెంకటేష్, ప్రవీణ్, భాగ్యరాజు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు భారీగా రాలిన వరి ధాన్యం

**-నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు**

*మోటకొండూర్, (ప్రభాతవార్త) :*

మండలంలో వడగండ్ల వాన, గాలి దుమారానికి భారీగా వడ్లు రాలిపోయి రైతులకు కన్నీరు మిగిల్చాయి. మోటకొండూరు మండల కేంద్రంతో పాటు వర్టూర్, చందేపల్లి, చాడ, తేర్యాల, చామాపూర్, మాటూర్, అమ్మనబోలు తదితర గ్రామాలలో వడగండ్ల వాన కురిసి పంట చేతికి వచ్చే సమయానికి పూర్తిగా నేల రాలిపోయాయి. గాలి దుమారానికి చెట్లు విరిగిపడ్డాయి. మోటకొండూర్ మండల పరిధిలోని గ్రామాలకు వెళ్ళే దారిలో రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి, ఎల్లారెడ్డికి





చెందిన పశువుల కొట్టం కూలి పోయింది. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

*కోదాడ రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)*

పదవ తరగతి పరీక్షలు పట్టణంలో ప్రశాంతంగా జరుగుతున్నట్లు కోదాడ డివిజనల్ విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు గాను 2192 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2185 మంది హాజరు కాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. సిసి రెడ్డి విద్యానిలయం పరీక్షా కేంద్రంలో ఒకరు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకరు, కట్టా శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఒకరు, తేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ముగ్గురు, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎటువంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఉద్యోగాలకు ఎంపికైన కిట్స్ విద్యార్థినిలు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)*



కాన్‌సెన్‌ట్రిక్స్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ కంపెనీలో ఉద్యోగాలకు కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థినిలకు ఆన్‌లైన్ అసైన్‌మెంట్ టెస్ట్ ద్వారా కమ్యూనికేషన్ లెవల్స్‌ను పరిశీలించి మొత్తం 145 మంది విద్యార్థినిలు ఇంటర్వ్యూలో పాల్గొనగా 42 మంది విద్యార్థినిలు హెచ్ఆర్ రౌండ్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలకు రూ. 2.40 లక్షల నుండి రూ. 3.25 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వర రావు, టిపివో ఎజాజ్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ నూతన కమిటీకి గ్రామీణ వైద్యుల ఘనసన్మానం

*మోత్కూరు (ప్రభాతవార్త):*



మోత్కూర్ మండలం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా ఛైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు బొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎన్.చారిలను మంగళవారం సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ వారు నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలకు మా గ్రామీణ వైద్యులు పూర్తిగా సహకారం అందిస్తారని, మేము ప్రత్యేకంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. గ్రామీణ వైద్యులకు రెడ్ క్రాస్ తోడ్పాటును అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దుబ్బాక అశోక్, ప్రధాన కార్యదర్శి గనగాని నర్సింహ గౌడ్, కోశాధికారి నర్సింగరావు, జిల్లా ఈసీ మెంబర్ కొక బిక్షం, కార్యవర్గ సభ్యులు వెంకన్న, మల్లేష్, యుగేందర్, రమేష్, మధు, సాయికిరణ్, అర్జున్, దశరథ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన కంటి వెలుగు కార్యక్రమం

*మోత్కూరు (ప్రభాతవార్త):*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డు గాంధీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరం కార్యక్రమం మోత్కూర్ కంటి వెలుగు కార్యక్రమం జనవరి 19న మొదలుకొని ఏప్రిల్ 4 మంగళవారం గాంధీనగర్ 12వ వార్డులో దిగ్విజయంగా ముగించారు. ఈ క్యాంపులో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ త్రివేణి, ఆప్తమాలజిస్ట్ నవిత, డీఈఓ ఆఫ్రిన్, ఏఎన్ఎమ్మెస్ రాములమ్మ, జె.సైదమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ కూరెల్ల కుమార్‌స్వామి శాలువలతో సన్మానించడం మేమెంట్ ఇచ్చారు. వారితోపాటు 12వ వార్డు అధ్యక్షులు కూరెల్ల సైదులు, మోత్కూర్ మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ కూరెల్ల రమేష్, 12వ వార్డు యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి నాగేష్, మోత్కూర్ మున్సిపాలిటీ కార్మిక విభాగ ఉపాధ్యక్షులు కూరెల్ల నాగరాజు, మెంట ఎల్లయ్య, కూరెల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి ఆకుపూజ

*కోదాడ టౌన్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)*



వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం అభయాంజనేయస్వామికి ఆకుపూజ, అష్టోత్తర కార్యక్రమాలు, సింధూర పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పూర్ణయ్యాచార్యులు, వెంకటకృష్ణమాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ జుకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు, పుల్లయ్యచారి, వెంకటకృష్ణమాచారి, ఒరుగంటి నవీన్, ఆకుల పుల్లారావు, నర్రా శ్రీను, ఒరుగంటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వెలిశాలలో సామూహిక బోధ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

*తిరుమలగిరి 04 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో బోద వ్యాధి నిర్ధారణ సామూహిక రక్త పూత నమూనాలను వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సేకరించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ బిచ్చునాయక్ మాట్లాడుతూ వ్యాధిని కలిగించే అండక్యూ లెక్యూ దోమ మురికి నీటిలో స్థావరాన్ని ఏర్పరచుకొని రాత్రి పూట మాత్రమే కుట్టడం వలన వ్యాధి వస్తుందని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరయ్య, సబ్ యూనిట్ అధికారి నర్సయ్య, సూపర్‌వైజర్ రామచంద్రు, గ్రామపంచాయతి కార్యదర్శి బీమ్‌జా, వెంకటమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భవన్ ప్రకటనతో కెసిఆర్‌కు పాలాభిషేకం

*తిరుమలగిరి 04 (ప్రభాతవార్త)*



ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో బంజారా భవనం ప్రకటనతో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ చిత్రపటాలకు బంజారా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, కిష్టునాయక్, కందు కూరి లక్ష్మయ్య, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం

*మోటకొండూర్, (ప్రభాతవార్త) :*



ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మరణించిన కుటుంబాల నిలిగొండ లక్ష్మయ్య, శివరాత్రి బక్కమ్మల కుటుంబసభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఒర్సు కుమార్, చామకూర రవీందర్‌రెడ్డి, దొంతిరి శ్రీరామ్‌రెడ్డి, ఐల వెంకటేష్, గువ్వల రవి, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్‌రాజ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నష్టపోయిన పంటలను డీసీసీ అధ్యక్షులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం గ్రామ కమిటీలు వేయడం జరిగినదని అన్నారు. మండలంలో మొత్తం 462 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచన



వేయగా ప్రభుత్వం మాత్రం నష్టం వాటిల్లిందని ప్రకటించడం సరికాదని రైతులకు పూర్తి స్థాయి నష్టం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన 10వేలు నష్టపరిహారం, డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణానికి 3 లక్షలు కేవలం ప్రకటనకు మాత్రమే పరిమితం అని విమర్శించారు. రేషన్ కార్డుల్లో పెండ్లయిన ఆడపడుచుల పేర్లు తొలగించడం మాత్రం వెంటనే చేయడం, అత్తవారి ఇంటి రేషన్ కార్డులోల మాత్రం భర్తి చేయడం వంటి వాటిలో వితంతు పెన్షన్‌లు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, ఎంపీటీసీ సామి రాంరెడ్డి, నాయకులు గరిసె రవి, బాతరాజు బాలనర్సింహ, బద్దం సంజీవరెడ్డి, పల్లెర్ల సుదాకర్, ఉక్కర్తి స్వామి, శెనిగారపు పాండు, మైసొల్ల ప్రవీణ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, బత్తిని సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్‌పై గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని వలిగొండ, నాతాళ్లగూడెం గ్రామాల మధ్య రైల్వే లైన్‌పై గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కీమేన్ శ్రీనివాస్ ఉదయం 9 గంటలకు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి రైల్వే పోలీసులు చేరుకొని పంచనామా నిర్వహించి, మృత దేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు గుర్తు తెలియని వ్యక్తి రైల్‌లో నుంచి పడి మృతి చెందినట్లు ఆనుమానిస్తున్నామని, నల్ల పాయింట్, ఆరెంజ్ కలర్ షర్ట్ ధరించి సుమారు 35-40 సంవత్సరాలు ఉన్నట్లు గుర్తించారు. గుర్తు తెలియని శంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



# 10వ తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -బీఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్

*మోత్కూరు ప్రభాతవార్త:*

పదవ తరగతి ప్రశ్న పత్రం సోమవారం తెలుగు, మంగళవారం హిందీ పేపర్లు వాట్సాప్ ద్వారా లీకేజీ చేసిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్‌ఎస్‌ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో శ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.. టిఎస్‌టిఎస్‌సిలో టౌన్ ప్లానింగ్ పరీక్ష లీకేజీని మరవకముందే సోమవారం పదవ పరగతి పరీక్షలు ప్రారంభమై తెలుగు, హిందీ పేపర్ లీకేజీలు చేయడం వల్ల పదోవ తరగతి



అత్యున్నత స్థానంలో ఉండాలని విద్యార్థులు రేయింబవళ్లు చదివి పరీక్షలు వ్రాస్తున్న క్రమంలో పేపర్ లీకేజీలు విద్యార్థులను, వారి తల్లి దండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనల వల్ల పరీక్షలు ప్రతిభ కల్గిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పరీక్షలను రద్దు చేయాలనే ఆలోచన చేస్తే అది విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని చెప్పారు. భారాస ప్రభుత్వ హయాంలో రైతులకు, నిరుద్యోగులకే కాదు విద్యార్థులకు ఆత్మహత్యలు విద్యార్థులకు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలలో ప్రశ్న పత్రల లీకేజీలతో అధికారులు చెలమాటాడుతున్న తరుణంలో అందుకు పర్యవేక్షణ లోపం చేసినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మండలంలో భారీగా ఈదురు గాలులు, అకాల వర్షం

*ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :*







మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులకు అకాల వర్షానికి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. మండలంలోని పారుపల్లి, తీరేపాక గ్రామాలలో ఈదురుగాలులు భారీగా వీయడంతో భారీ వృక్షాలు నేలకొరిగాయి. రోడ్లకు అడ్డంగా విరిగిపడ్డాయి. విద్యుత్ స్థంబాలు కూలి పోయాయి. బండ యాదగిరికి చెందిన పశువుల గొట్టం పూర్తిగా ధ్వంసం అయ్యింది. రేకులు గాలిలో ఎగురుకుంటూ ఇతర ప్రాంతంలో పడ్డాయి. వరి పంటకు కూడా నష్టం జరిగింది. తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పార్టీల తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి

*గుండాల ప్రభాతవార్త:*

తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలను నిరుపేదలందరికీ చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం అయన మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించిన సిపిఐ మండల మహాసభలో పాల్గొని, మాట్లాడుతూ.. దళితబంధు పథకం, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులైన అందరికీ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 57 ఏల్లు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లులను విడుదల చేయాలని, మండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన నవాబ్‌పేట రిజర్వాయ కాలువలను తక్షణమే పూర్తిచేసి, కాలువ తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు సకాలంలో పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులను విత్‌డ్రా




చేయకుండా నిలిపివేసిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిపిఐ సహాయ కార్యదర్శి పి.సత్యనారాయణ చారి, మండల కార్యవర్గ సభ్యులు జి.మోహన్‌రెడ్డి, జోసఫ్, శ్రీను స్వామి, కృష్ణా హరి, చంద్రయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన సర్పంచ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చెన్నరాజు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారిది నిరుపేద కుటుంబమని తెలిసి వాసాలమర్రి గ్రామ సర్పంచ్ పోగుల ఆంజనేయులు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో చెన్నరాజు శంకరయ్య, అశోక్, సురేష్, పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

*గుండాల ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియశీల పాత్ర పోషించిన తొలి తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ తాంద్ర అమరావతి శోభన్ అన్నారు. సోమవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి సభలో పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి, రాజాకార్ల గుండెల్లో నిద్రపోయిన అమరవీరులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ శ్రీనివాస్, ఎంపీఓ పైళ్ల జనార్ధన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, సర్పంచ్, ఎంపీటీసీలు చిందం వరలక్ష్మి ప్రకాష్, కుంచాల సుశీల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన హృదయ స్పందన పునర్జీవం శిక్షణ

*గుండాల ప్రభాతవార్త:*

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గుండె పునర్జీవంలోకి తేవడం ఎలా అనే అంశంపై సోమవారం ఎంపీపీ తాంద్ర అమరావతి శోభన్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ హేమంత్ సూచనల ప్రకారం గుండెపోటు వచ్చిన వ్యక్తిని ఏరకంగా రక్షించుకోవాలనే కోణంలో ఎన్ని స్టేజీలల్లో మనిషి జీవాన్ని తిరిగి రప్పించు కోవోచ్చో, ఏఏ పద్ధతులు అవలంబిచోచ్చో అర్ధమయ్యే పద్ధతులు సులభతర భాషలో శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ రాచర్ల శ్రీనివాస్, డాక్టర్ హైమావతి, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని పహిల్వాన్ పూరంకు చెందిన దుబ్బ పోషయ్య ఇటీవల అనారోగ్యానికి గురై సోమవారం మృతిచెందడంతో వారి కుటుం సభ్యులకు సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి రూ.10వేలు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నరసింహరెడ్డి, కస్తూరి సత్యనారాయణ, వనగంటీ సత్యనారాయణ, రాగీరు బాలరాజు, వట్టిపల్లీ సిద్ధప్ప, ఏనుగు మాధవరెడ్డి, రాగిరు మల్లయ్య, వట్టిపెల్లి దనంజయ్య, వనగంటి భాస్కర్, బండార్ కృష్ణయ్య, ఏనుగు మైసిరెడ్డి, బండారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం.. నేతలను ఏకతాటిపై తెచ్చేనా

**మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఆత్మీయ సమ్మేళనాలు**

**ఏప్రిల్ నెలాఖరికి పూర్తి చేసేలా కార్యాచరణ**

**పలు నియోజకవర్గాల్లో ముఖ్య నేతలకు అందని ఆహ్వానాలు**

**జిల్లాలో మొదలైన ఆత్మీయ సమ్మేళనాలు**

*శాలిగౌరారం ప్రభాతవార్త*

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యలంలో బిఆర్ఎస్ శ్రేణుల నడుమ ఉన్న విబేధాలను తొలగించేందుకు బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు , రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు పార్టీ బలోపేతం కొరకు రాష్ట్ర అధిష్టానం ప్రత్యేక దృష్టి సాధించింది. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఆత్మీయ సమ్మేళనాలు మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఇన్‌చార్జిలను నియమించారు. యాదాద్రి జిల్లాకు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, సూర్యాపేట జిల్లాకు రాష్ట్ర రోడ్డు డెవలప్‌డెంట్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్, నల్లగొండ జిల్లాకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలను నియమించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేల సారధ్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాల్లో వీలైన చోట్ల మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌చార్జిలు పాల్గొంటున్నారు. గత కొన్ని రోజుల నుండి వరుసగా నియోజకవర్గాల్లోని



ఆయా మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోని నిర్వహిస్తున్నారు. అందుకు అనుగుణంగా నియోజకగర్గంలోని కొత్త, పాత నేతలను ఏకతాటిపై తెచ్చేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, జిల్లా మంత్రి శాయ శక్తుల కృషి చేస్తున్నారు. కానీ రానున్న ఎన్నికల్లో పాత క్యాడర్ సహకరిస్తుందన్న సందేహాలను రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన నేతలు ఇటీవల కాలంలో పార్టీకి అంటి అంటన్నట్లుగా ఉండడంతో ఈ విషయం రాష్ట్ర అధిష్టానం దృష్టికి వెళ్లినట్టు తెలిసింది. అందరిని కలుపుకోని పోవాలని ఆదేశాలు ఇవ్వడంతో కొత్త, పాత వారిరి జిల్లా ఇన్‌చార్జిలకు మంత్రి ఇటీవల ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడి ఆత్మీయ సమ్మేళనాలకు ఆహ్వానించినట్లు తెలిసింది. గతంలో చురుగ్గా వ్యవహరించి పార్టీని అధికారంలోకి తీసుకవచ్చిన కొంతమంది ఇటీవల కొన్ని కారణాల వల్ల స్తంబ్ధంగా ఉండిపోయారు. అయితే ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో స్తంబ్ధంగా ఉన్న వారిని ఈ సమావేశాలకు ఆహ్వానించడం లేదని తెలుస్తుంది. అయితే వారిని ఆహ్వానిస్తే పార్టీ తమకు పట్టించుకోని అంశంతో పాటు అధికార పదవులు ఇవ్వని వ్యవహారాలను తెరపైకి తెచ్చి గలాటా సృష్టించే అవకాశం ఉందని వారు రాకుంటేనే బాగుంటుందన్న వాదన కూడా వినిపిస్తుంది. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో రామన్నపేట, మునగాల, మద్దిరాల, కోదాడ, శాలిగౌరారం, మోత్కూరు, గర్రంపోడు, నార్కట్‌పల్లి, త్రిపురారం, తిప్పర్తి, మేములపల్లి, నడిగూడెం, చిట్యాల, రాజపేట మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు ప్రారంభమైనవి. ఆత్మీయ సమ్మేళనాలకు ముఖ్య నాయకులను కూడా పిలవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ ఆశిస్తున్న వారితో పాటు ఇప్పటికైన తమ ఉనికి ప్రమాదకరంగా ఉన్న భావన ఉన్న నాయకులకు ఆహ్వానం అందడం లేదు. మరియు ఈ సమీక్ష సమావేశాలలో కార్యకర్తల సమస్యలపై చర్చిస్తారని అనుకున్న పలువురి కార్యకర్తల ఆశ నిరాశగానే మిగిలిపోయింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీని ఏలా తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే విషయాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారే తప్ప కార్యకర్తల గురించి పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. పార్టీ గెలుపు కోసమే తామున్నామే తప్ప తమ సమస్యలను పట్టించుకునే వారు లేరని పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఒకరినొకరు చర్చించుకోవడం కనిపిస్తుంది.

# బొందుగులపై ప్రకృతి కన్నెర్ర

## -అరగంటలో 600 ఎకరాలకు పైగా వరి ఇతర పంటలు ధ్వంసం

## -చేతికొచ్చిన పంట మట్టిలో కలిసిపోవడంతో లబోదిబోమంటున్న అన్నదాతలు

*రాజాపేట ప్రభాతవార్త:*

గత కొన్ని రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పులు ఇతర ప్రాంతాలలో ఈదురు గాలుల, వడగండ్ల బీభత్సం భయపడ్డట్లుగానే రాజాపేట మండలంలో కూడా అన్నదాతలకు పాలిట శాపంగా మారింది. మంగళవారం కేవలం అరగంట మాత్రమే ఈదురుగాలుల వడగండ్ల వాన అన్నదాతల కష్టాలు, పెట్టుబడి, ఆశలపై పూర్తిగా నీళ్ల జల్లి వారి పంటలను మట్టిలో కలిపేసాయి. కేవలం బొందుగుల గ్రామ పరిధిలో మాత్రమే ప్రకృతి కన్నెర్ర చేసి అక్కడి రైతులను నిండా ముంచేసింది. మంగళవారం సాయంత్రం మూడు గంటల సమయం నుండి మూడున్నర గంటల వరకు అరగంట పాటు ఏకధాటిగా ఈదురుగాలులు, వడగండ్ల వాన ముంచెత్తింది. గోలికాయ సైజులో వడగండ్ల బీభత్సం పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. వరి కంకులపై గింజ







కూడా లేకుండా పూర్తిగా నేలరాలిపోయాయి. మామిడి ఇతర పంటలు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. సుమారు 600 ఎకరాలకు పైగా పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. బుధవారం క్షేత్ర పరిశీలన నిర్వహించిన అనంతరం రైతుల వారీగా పంటల నష్టాల వివరాలను పూర్తిగా అంచనా వేయనున్నట్లు వ్యవసాయ అధికారిని మాధవి చెప్పారు. ఈ విషయంపై కిసాన్ మోర్చా రాజాపేట మండల అధ్యక్షులు మేడబోయిన శివ రాములు స్పందిస్తూ రైతులు శ్రమించిన పంటలు అరగంటలోనే నేలపాలయ్యాయని ప్రభుత్వం అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు పరిహారం అందించి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పరీక్ష కేంద్రం తనిఖీ

*శాలిగౌరారం 04 ప్రభాతవార్త*

ప్రశాతం వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, గీతాంజలి స్కూల్, మాదారం కలన్ హైస్కూల్‌ను పరిశీలించారు. చీఫ్ సూపర్ డాన్స్ డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లు మరియు సెంట్రల్‌లో పనిచేసే సిబ్బంది ఎవరు కూడా ఫోన్లను సెంటర్ లోపలికి తీసుకరాకూడదని సూచించారు. అలాగే సెంటర్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు గుంపులు గుంపులుగా ఉండవద్దన్నారు. మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. గీతాంజలి స్కూల్లో 111 మంది విద్యార్థులకు గాను 111 మంది విద్యార్థులు హాజరయ్యారని, మాదారం జిల్లా పరిషత్ పాఠశాలలో 91 మంది విద్యార్థులకు గాను 91 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం మండలంలో మూడు సెంటర్లకు 322 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించారు. వీరి వెంట మండల విద్యాధికారి నాగయ్య ఉన్నారు.

# రెండవ రోజు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

*శాలిగౌరారం 04 ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు రాసే 330 మంది విద్యార్థులకు రెండవ రోజు శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రాయకృష్ణగౌడ్ సహకారంతో శాలిగౌరారం జడ్పి స్కూల్, గీతాంజలి స్కూల్, మాదారం జడ్పి స్కూల్లోని పదవ తరగతి పరీక్ష సెంటర్‌లో విద్యార్థులు మండుతున్న ఎండలకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ ప్యాకెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అశోకచారి, వెంకట్రామశర్మ, వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్, రాంమూర్తి, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

*శాలిగౌరారం 04 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ పేదలు, అనాథలను ఆదుకునేందుకు ముందుకు రావాలని నల్గొండ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్స్ మంగళవారం శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని పానగల్లు రోడ్‌లో ఉన్నటువంటి శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్స్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మెన్ మోదిన్ పాష, వైస్ చైర్మెన్ అంజయ్య, కన్వీనర్ వీపూరి పరంకుశం, జనరల్ సెక్రటరీ గుండె జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సద్దాం హుస్సెన్, బోగిరి వెంకన్న, సైదులు, జిల్లా యాదగిరి, కరుణాకర్, బెల్లం యాదగిరి, సోమనబోయిన వెంకన్న, పల్లె రాములు, సిలువేరు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకంపై డాక్యుమెంటరీ చిత్రీకరణ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ముఖ్య మంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో దళిత బంధు పథకంపై మంగళవారం డాక్యుమెంటరీ చిత్రీకరించారు. ఈ సంద ర్భంగా గ్యార అండాలు డోజర్ ట్రాక్టర్, సౌందర్య డోజర్ ట్రాక్టర్, బొల్లారం రాములు గొర్రెల పెంపకం, చిన్నూరి లక్ష్మి ఆటో, కూరగాయల వ్యాపారం, బుర్రకాయల ఉషా, బొల్లారం కవితలు సెంట్రింగ్‌లతో దళిత బంధుపై ఉపాధి పొందుతున్నట్లు డాక్యుమెంటరీ చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కెమెరా మెన్ శివ, దళితబంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులకు కోళ్ళఫారాలు ధ్వంసం

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



మండలంలోని పారుపెళ్ళి గ్రామం లో మంగళవారం సాయంత్రం వీచిన బారీ ఈదురు గాలులకు నాలుగు కోళ్ళఫారాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సిమెంట్ రేకులు, ఖడీలు, పూర్తిగా ముక్కలు ముక్కలుగా మారాయి. దాంట్లో ఉన్న సుమారు 20వేల కోళ్ళు మృతిచెందాయి. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలి

**: ఎమ్మెల్సీ కడియం**

*చౌటుప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



సిఎం కేసిఆర్ నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో జరుగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్న రాష్ట్రం ఏదైనా ఉందా అంటే అది కేవలం తెలంగాణ రాష్ట్రమేనని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఆత్మీయ సమ్మేళనాల ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కడియం శ్రీహరి అన్నారు. మునుగోడు నియోజవకర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, చండూరు ఎంపిపిపి పల్లె కళ్యాణి రవికుమార్, పల్లె రవికుమార్‌లతో పాటు నియోజవకర్గంలోని అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని రెండు లేదా మూడు క్లస్టర్లుగా విభజించి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలని సూచించారు.



## భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా రాయరావుపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు ఈ నెల 6వ తేదీ వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం అఖండ దీపారాధన, స్వస్తి వాచకం, అంకురార్పణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదో తేదీ భవానీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, 6వ తేదీన స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సర్పంచు బొర్ర బొర్ర సంతోష రమేష్, దేవస్థాన అధ్యక్షులు బండారి రాందాస్, కోట్ల పెంటేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, రంగోల వెంకటేశం, మంజుల జంగయ్య, జ్యోతి నాగరాజు, క్రిష్ణవేణి, సురేష్, శ్రీనివాస్, మాధవి, సత్యనారాయణ తదితరులున్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో సోమవారం నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా ముగిశాయి. సెకండ్ ల్యాంగ్వేజి అయిన హిందీ పరీక్షకు గాను 1220 మందికి గాను 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హిందీ పరీక్షకు నలుగురు గైర్హాజర్ కాగా, 1216 మంది హాజరైనట్లు ఇంచార్జీ ఎఇఒ పాల్వాయి నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు.

## హనుమాన్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాణపురం మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 6న నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర కరపత్రాలను మంగళవారం శంకరానంద స్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో హనుమాన్ ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామ పురవీధుల గుండా శోభ యాత్ర ర్యాలీలు నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్సిపాలిటీని సమిష్టిగా అభివృద్ధి చేసుకుందాం

*చౌటుప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 17వ వార్డులో మంగళవారం ఆయన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న మౌళిక సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం 2022 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు సౌరవ్ కుమార్ సైనీ(అస్సాం), ఆకాష్ శశిరివల్(ఛత్తీష్‌ఘడ్), ఎం.ఆదిత్య పాటిల్, ఎ.పోఖ్రాల్(నేపాల్)కు చెందిన అధికారులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో సందర్శించి విధులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్ పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులున్నారు.

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి -బీజేపీ

*మోత్కూరు ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షలన్నింటి పరీక్షా పేపర్లను టీఎస్‌పీఎస్ లీకేజీ కావడానికి, పదవ తరగతి తెలుగు, హిందీ పేపర్ల లీకేజీకి కారణమైన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని, నిరుద్యోగులందరికి రూ.1 లక్ష నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ మున్సిపాల్ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కోశాతం నాగార్జునరెడ్డి, మున్సిపాల్ అధ్యక్షుడు బి.రాజు, సజ్జనం మనోహారి, మరాటి అంజయ్య, టంగుటూరి వెంకన్న, బిరుడు శ్రీను, కొప్పుల గురు, ముత్తినేని తిరుమలేష్, మామిడాల యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

యుటిఎఫ్ తిరుమలగిరి, నాగారం మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం తిరుమలగిరి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలు చేపట్టాలని పెండింగ్‌లో ఉన్న టిఏ బకాయిలను, పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సర్వీస్ రూల్స్ ప్రకటించాలని కోరారు. కెజిబివిలో దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని కెజిబివి పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సోమయ్య, నాగారం మండల అధ్యక్షులు నాగయ్య, తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి వి.ఎల్.ఎన్‌చార్యులు, నాగయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బాలరాజు, సీనియర్ నాయకులు సంజీవకుమార్, నర్సయ్య, రాంరెడ్డి, కృష్ణమూర్తి, అంజయ్య, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, మహేష్, శ్రీనివాస్, రహీం, రవిబాబు, హుస్సేన్, ఉపేందర్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆది గురువు తల్లి

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*




పిల్లలకు ఆది గురువు తల్లి అని ఆ తర్వాత తండ్రి మూడవ వ్యక్తి ఉపాధ్యాయుడని బలగం సినీ నటుడు కొమరయ్య తాత, కేతిరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తల్లి బిడ్డను కనడానికి తన ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనిస్తుందని చెప్పారు. పుట్టినప్పటి నుండి పెద్దయ్యే వరకు ఏది మంచి ఏది చెడు అనే విషయాన్ని తల్లి నేర్పుతుందని చెప్పారు. బిడ్డలు కన్న ప్రతి తల్లి ధన్యురాలు అని చెప్పారు. బలగం సినిమా తనకు ఎంతో బలాన్ని, బలగాన్ని సమకూర్చిందని చెప్పారు. మానవ సంబంధాలను కలుపుకునే సినిమా బలగం సినిమా అన్నారు. ఈ సందర్భంగా సైకలాజిస్ట్ పిల్లల ప్రవర్తనపై తల్లులు ఏ విధంగా గమనించాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*పెద్దవూర, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*



పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ పెద్దవూర జాతీయ రహదారి చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నగూడెం స్టేజ్ వద్ద సుంకిశాల ముత్యాలమ్మ ఆలయంలో యూత్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జయవీర్ మండల గిరిజన నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అలుగుల బ్రహ్మారెడ్డి, కోట నాగిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, మండల అధికార ప్రతినిధి మోహన్‌నాయక్, యువజన నాయకులు హనుమంత్‌రెడ్డి, శ్రీకాంత్, జటావత్ రమేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

## పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపు రేకలు మారిపోయాయని అన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు భీమా వంటి చారిత్రాత్మక పథకాలను సిఎం కేసిఆర్ రూపకల్పన చేశారని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో షేక్ సయ్యద్, ఒరిశెట్టి నగేష్, కారే బద్రయ్య, నర్సింగ్ యాదయ్య, గంగుల శ్రీను, ఒరిశెట్టి భాస్కర్, పోగుల నాగార్జున, నకిరేకంటి గోవర్ధన్, పుట్ట విజయ్ కుమార్, జక్కల వెంకన్న, నడ్డి వెంకన్న, నక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట దామోదర్ మార్కెట్ డైరెక్టర్ చిలుకూరి గోవర్ధన్ , బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ వార్డు సభ్యులు నకిరేకంటి గోవర్ధన్,పుట్ట శైలజ దవరథ, నకిరేకంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

## ఏఐకెయంఎస్ డిమాండ్

నకిరేకల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) ఆధ్వర్యంలో నకిరేకల మండల కేంద్రంలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ ఏఐకెయంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ రైతులు వరి పంట కోతలు మొదలు పెట్టారని, మండల వ్యాప్తంగా వెంటనే ఐకేపి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కొత్త గ్రామాల్లో ఐకేపి సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు జిల్లాలో వరి కోతలు మొదలుపెట్టారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకేపి సెంటర్లలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని దేశంలో 70శాతం మంది ఉన్నారని అప్పులు తీసుకొచ్చి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధర రాక అప్పులు తీసుకొచ్చి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధర రాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను సబ్సిడీ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. గత 15 రోజుల క్రితంచెడు వానలతో రైతులు పంటలను నష్టపోయారని వారందరినీ ప్రభుత్వం తక్షణమే గుర్తించి పరిహారం చెల్లించాలని గుర్తుచేశారు. తెలంగాణరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన లక్షల రూపాయల రుణమాఫీని చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఏ రోజుకు ఆరోజు కూలి డబ్బులను అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండజిల్లా నాయకులు యం. వెంకటేశ్వర్లు, బి. నర్సింహ్మా, వి.జాని, సురారపు ఉదయ్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు గొడుగులు అందజేసిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు

నకిరేకల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



నకిరేకల్ మండల కేంద్రంలోని రోడ్డు వెంబడి వుండే చిరువ్యాపారులు ఎండలో వారు పడుతున్న బాధను చూసి నేడు తమ బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగులు అందజేశారు. అనంతరం ఎంపిపి దంపతులు మాట్లాడుతూ రోజు ఎండలో పొద్దుగూకులు కష్టపడి తమ కుటుంబాలను పోషిస్తున్న చిరువ్యాపారులకు గొడుగులు అందజేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, ఎల్లప్పుడు చిరు వ్యాపారులకు తమ వంతు సహాయం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిజిఆర్ సైన్యం ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కేతేపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



కేతేపల్లి మండలంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరయ్యారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తదితరులు హాజరయ్యారు.

## గ్రామపంచాయితీ రికార్డుల పరిశీలన

మోతె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండలంలోని బీక్యా తండాలో పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, నర్సరీలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలన్నారు. సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిసింగ్ నాయక్, సర్పంచ్ ఝాన్సీ బాబునాయక్, పంచాయితీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళ శేఖర్ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

కేతేపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం పెరుమాళ్ళ శేఖర్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఇటు సమావేశ మునకు బోళ్ళ వెంకటరెడ్డి, చైర్మన్ సింగిల్ విండో మరియు తహశీల్దార్ మధుసూదనరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ మండల అధికారులు పాల్గొని ఎజెండా అంశాలని సమీక్షించనైనది. అదే విధంగా మండల డిపి పనులు ప్రణాళికలు ఆమోదం తెలియ జేయడమైనది. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలి నర్సమ్మ మృతదేహానికి పూలమాలవేసి అంతిమయాత్రలో పాల్గొన్న మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



గుర్రంపోడ్ మండల ములకలపల్లి గ్రామ సర్పంచ్ మండలి దీపరాములు (రాములు) అమ్మ మండలి నర్సమ్మ మంగళవారం ఉదయం మరణించారు. అట్టి విషయం తెలుసుకొని ములకలపల్లిలోని వారి ఇంటి వద్ద మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరి వెంట మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, జిల్లా ఎస్టి సెల్ నాయకులు నాగరాజు నాయక్, సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, మేడి వెంకన్న, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి పులకరం వెంకటయ్య, మేడి లింగయ్య, జాల రాములు, జాల మల్లయ్య, నర్ర నారాయణ, పూల సహదేవ్ తదితరులు నివాళులర్పించారు.

## నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామంలో హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర

నకిరేకల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



మంగళవారం రోజు నకిరేకల్ మండల పాలెం గ్రామంలో రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర గురించి గ్రామ గ్రామాన గడపగడపకు వారి సందేశాన్ని చేరవేసేందుకు మొదలుపెట్టిన హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర చేసి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామంలోని ప్రతి గడపకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రావలసిన ఆవశ్యకత గురించి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవటానికి జాగా ఉన్నవారికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేస్తామని, గ్యాస్ సిలిండర్ ఐదు వందల రూపాయలకే, రైతులకు రూ. 2లక్షలు ఒకేసారి రుణమాఫీ, ధరణి పోర్టల్‌ను ప్రక్షాళన చేస్తామని వివరిస్తూ నకిరేకల్ నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దైద రవీందర్ యాత్ర సాగించినారు. కాంగ్రెస్ పార్టీ పాలెం గ్రామశాఖ అధ్యక్షులు చింత పున్నమయ్య, వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మాచర్ల శేఖర్, తాటిపాముల లింగయ్య, తాటిపాముల సైదులు, పెరుమాళ్ళ నరేష్, మాదగోని సాయి, చింత గణేష్, చింత ఆజాద్, కల్లేపల్లి పండు, కల్లేపల్లి దానెల్, కందుకూరి స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్ నింధితులను కఠినంగా శిక్షించాలిః యువజన కాంగ్రెస్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 4:**

పేపర్ లీక్ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేషయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిన్న పదవ తరగతి పరీక్ష పత్రం నిజామాబాద్‌లో లీక్ అయిందని, ఈరోజు వరంగల్ జిల్లాలో లీక్ అయిందని దీని వల్ల పేద విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఎన్ఎస్‌యూఐ , యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్ఎస్‌సీ బోర్డు దగ్గర ధర్నా నిర్వహిస్తే అరెస్ట్ చేశారని, నాయకుల అరెస్ట్‌ల మీద దృష్టి పెట్టడం కాకుండా పేపర్ లీకేజీ చేస్తున్న వారిపై దృష్టి పెట్టాలని ఎద్దేవ చేశారు. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి



నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మేరావత్ మునినాయక్, అనంద్, అనుముల అంజి, బొంగరాల ఏసురాజు, ప్రకాష్‌రెడ్డి, కొండల్, గౌతమ్, నవీన్, విశ్వనాథ్, చంద్రి, వేణుగోపాల్‌రెడ్డి, రాముానాయక్, యుగందర్, కోటేష్, రామాచారి, అనిల్, వినోద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికి సామాజికసేవా ధృక్పదం ఉండాలి

**దేవరకొండ,4ఎప్రిల్, ప్రభాతవార్త:**

ప్రతి వ్యక్తికి చదువుతోపాటు సమాజ సేవ చేసే దృక్పధం ఉండాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి అన్నారు. మంగళవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో తెలంగాణ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల బాలికల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును ఆయన సందర్శించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, స్థానిక సర్పంచ్ వడిత్య దిప్లనాయక్, ఉప సర్పంచ్ వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల, ప్రోగ్రాం అధికారి భావనలక్ష్మి, సునీతరాణి, విజయలక్ష్మి, వార్డు సభ్యులు బాలాజి, గణేష్, పంచాయితి కార్యదర్శి హరిత, ఏఎన్ఎం



విద్యావతి, అంగన్వాడి టీచర్ కమలమ్మ, కలమ్మ, ఆశ కార్యకర్తలు ధనమ్మ, అలివేలు, వెంకటమ్మ, పాఠశాల ప్రధానోపాద్యాయులు దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**చండూరు,4ఎప్రిల్, ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని లక్కినేనిగూడెం పరిధిలో అకాల వర్షానికి ప్రభావితమైన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్, క్షేత్ర సందర్శన చేశారు. ఆయన రైతులతో మాట్లాడుతూ వరిపంట ప్రస్తుతం పాలు పోసుకునే దశనుండి గింజ గట్టిపడే దశలో ఉందని, అకస్మాత్తుగా కురిసిన వర్షాలకు మెడవిరుపు తెగులు, కాండంకుళ్లు తెగులు ఉధృతి పెరికే ఆస్కారం ఉందని అన్నారు. వీటి నివారణకు రైతుసోదరులు మడులలో ఎక్కువగా నిలిచిన నీటిని బయటకు పంపివేయాలని, కిందపడిన వరిపైరును పైకి లేపి కట్టలు కట్టాలని తెలిపారు. తెగులు గమనించిన వెంటనే టెబూకోనజోల్+ట్రీఫ్లాక్సి స్ట్రోబిన్ 70-80గ్రాములు ఎకరానికి పిచికారి చేసి అరికట్టవచ్చని తెలిపారు. పంట నష్టం నిబంధనల మేరకు ఉన్నట్లైతే సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమాచారం సేకరించి పై



అధికారులకు నివేదిక పంపిస్తామని ,రైతులు అధైర్యపడవద్దని అన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కె.సురేందర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, కారింగ్ భిక్షం, ఇతర రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



ఈనెల 9, 10 తేదీలలో తిరుపతిలో జరగనున్న ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత స్వాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, స్పందన నాట్యకళా మండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మినారాయణబాబులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రజాభవన్‌లో తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను కళాకారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలు తిరుపతి మహతి ఆడిటోరియంలో వివిధ రాష్ట్రాల నుండివచ్చిన కళాకారులచే నాటక కళాప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలకు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి కళాకారులు కొట్టు లక్ష్మినారాయణబాబు, కంబాల శ్రీనివాస్, గుంటి పిచ్చయ్య, ముస్తాఫా, సాముల మట్టారెడ్డి, కందుల విజయభాస్కర్‌రెడ్డి, తడకమల్ల రామచంద్రయ్య తదితరులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పది పరీక్షలు

**నిడమనూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బాలు తెలిపారు. మండలంలోని ముకుందాపురం ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 81 మంది విద్యార్థులకు గాను 81 మంది, నిడమనూరు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 188 మంది విద్యార్థులకు గాను 187 మంది, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులకు 179 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ ప్రమీల, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో తెలిపారు. పరీక్షా ప్రశ్నాపత్రాల లీకేజి నేపథ్యంలో అధికారులు పటిష్టంగా ఎస్ఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో ఎఎస్ఐ జోజి, కడతాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ శిక్షణ కార్యక్రమం

**దామరచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన దామరచర్లలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న స్వచ ్ఛ భారత్ మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్‌జి.శంకర్‌బాబు మాట్లాడుతూ ఓడిఎఫ్ నుండి ఓడిఎఫ్ ప్లస్‌గా గ్రామాలను అభివృద్ధిచేపట్టడం, సుస్థిర, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ పదార్థాల నిర్వహణ, వాడిన నీటిని కాలుష్యం గాకుండా వ్యర్థాలను ఎలా నిర్వహించాలనే విషయంపై అన్ని గ్రామపంచాయితీల పాలకవర్గానికి ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహాచారి, మొయినుద్దీన్, ఎంపిడివో జి.కె.మూర్తి, ఎంపివోమోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షలతో ఎస్‌డిఎఫ్ గ్రాంట్ నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులు

**నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని కల్లూరు గ్రామపంచాయితీ నుండి శివారు గ్రామం లాల్‌లక్ష్మిపురంకు ఎస్‌డిఎఫ్ నిధులురూ.5 లక్షలతో సిసి రోడ్డు నిరా ్మణ పనులను జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య , నేరేడుచర్ల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులుఅరబండి సురేష్‌బాబులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ రహదారులను నిర్మి ంచడంలో బిఆర్‌ఎస్ పార్టీ ముందు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీ నివాస్, సర ్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఎంపిటిసి నందిపాటి నాగవేణి గురవయ్య, పంచాయితీ కార్యదర్శి పద్మ, బుడిగె నాగరాజు, అనంతుల రాంబాబు, బుడిగె సతీష్ తదితరులు పాలొ ్గన్నారు.

# 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

పురపాలక సంఘ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ఈ నెల 30వ తేదీ వరకు చెల్లించే వారికి ఆస్తి పన్నులో 5 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రాయితీని పొందాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

# భాదితులకు ఆర్థిక సహాయం పంపిణీ

**మునుగోడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



అకాల వర్షానికి ఇళ్లు కూలిపోయిన అభాగ్యులకు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో భాదితులకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. మండల కేంద్రంలో ఈదురుగాలులలకు ఇంటి పైకప్పులు ఎగిరిపోయి వర్షానికి సామాగ్రి తడిచి అవస్థలు పడుతున్న భాదితులకు చేయూతగా 9వ వార్డు పరిధిలోని నారగోని నరసింహ, పందుల ధనేష్,. 4వ వార్డు పరిధిలోని మిరియాల నరసింహ కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ముగ్గురికి రూ. 30 వేలు ఆర్థిక సహాయం పార్టీ నాయకుల ద్వారా అందజేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, మండల నాయకులు బూడిద లింగయ్యయాదవ్, సాగర్ల లింగస్వామి, దుబ్బ జల్లయ్య, పందుల శ్రీను, ఎండి అన్వర్, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, బీసం విజయ్, బొడిగె అశోక్, ఈద రామలింగయ్య, ఉడుత సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆత్మస్థైరంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

యువత పోటీతత వ్వంతో పాటు ఆత్మస్థైర్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంవిఎన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కన్వీనర్ డాక్టర్ అక్కినపల్లి మీనయ్య అధ్యక్షత వహించారు. ఎ ంవిఎన్ విజ్ఞాన కేంద్రం ఎకనామిక్స్ ఫోరం ఎంఎ అర్ధశాస్త్రం కోచింగ్ తీసుకున్న వారణాసి కౌసల్య అనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబానికి ఎకనామిక్స్ ఫోరం మంగళవారం కొంత ఆర్థిక సహాయం చెక్కును జడ్పీ సీఈవో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కరణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయమన్నారకు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఎన్ని పోస్టులకు నేను ఉన్నాను అనే ఉద్దేశ్యంతో కష్టపడి ఇష్టంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. గతంలో కూడా ఈ విజ్ఞాన



కేంద్రంలో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులకు, గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. విజ్ఞాన కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలు, కర్తవ్యాలకు అనుగుణంగా పనిచేస్తుందని, వారి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎన్ ట్రస్టు సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సుల్తానా, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభోత్సవానికి అన్ని సిద్ధం చేయాలి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

నేడు విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కాబోతున్న బాబూ జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద చేసిన పనులను, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెయింటింగ్ పనులను మరోసారి సరిచూసుకోవాలని, కావాల్సిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ తల్లి విగ్రహం పక్కన పేరుకుపోయిన మట్టి దిబ్బలను తొలగించాలని, ఎన్‌జి కళాశాలకూడలిలోని ప్రాంతాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అదే విధంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఫౌంటేన్ ప్రారంభించడానికి కావాల్సిన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, పేరుకుపోయిన రాళ్లు, మట్టి దిబ్బలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నిరాశ్రయుల భవనంలో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. భాస్కర్ టాకీస్ కూడలిలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నాణ్యతతో



కూడిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. కూడలి పరిసర ప్రాంతాల్లో గుంతలుగా ఉన్న రోడ్లను సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిల్లో సదరం క్యాంపులు ఏర్పాటు చేయాలి

**మర్రిగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు గాను ఇటీవల షెడ్యూల్‌ను విడుదల చేశారని, మీ సేవా కేంద్రాల్లో చేసుకునే దరఖాస్తులకు సమయాభావం దివ్యాంగులు ధరఖాస్తులు చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కంచుకట్ల సుభాష్ పేర్కొన్నారు. సదరం స్లాట్ బుక్ చేసుకునేందుకు గాను వెళ్లిన క్రమంలో సుమారు గంట సమయంలోనే మీసేవా కేంద్రాల్లో సమయం ముగియడంతో వికలాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ఫ్లోరోసిస్ రక్కసికి బలైన ఎంతో మంది వికలాంగులు సదరం సర్టిఫికెట్‌ల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. కొందరు ధరఖాస్తు చేసుకున్నా జిల్లా అధికారులు అనేక విధాలుగా ఇబ్బంది పెట్టడంతో సర్టిఫికెట్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యకు బలైన వారు ఎ ంతో మంది ఉన్నారని, వారిలో 30 శాతం నుండి 100 శాతం వరకు సర్టిఫికెట్ ఇవ్వాలని ఆయన ప్ర ుభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంత మంది మంచాలకే



పరిమితమై మీ సేవా కేంద్రాలకు వెళ్లి బయోమెట్రిక్ వేయలేని, జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో క్యూ లైన్‌లో నిలబడలేని స్థితిలో ఉన్నారన్నారు. సరైన రవాణా సౌకర్యాలు లేని ఎంతో మంది ఇబ్బందులు పడున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారికి సదరం సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని సదరం క్యాంపు సమయం పెంచాలని ఆయన కోరారు.

# తమ్మడపల్లి సబ్‌స్టేషన్‌కు మోక్షమెప్పుడో?

**మర్రిగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి మంజూరైన 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఆయా గ్రామాల రైతులు, వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. తమ్మడపల్లి సబ్‌స్టేషన్ మంజూరుకు గాను రూ. 4.58 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు సబ్‌స్టేషన్ ప్రారంభం కాకపోవడంతో మర్రిగూడ సబ్‌స్టేషన్ అనుసంధానమైన ఎరుగండ్లపల్లి ఫీడర్, ఓవర్‌లోడ్‌తో రోజుకు పలుమార్లు పవర్ కట్ కావడంతో రైతులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే ఫీడర్ ఛానెల్ కింద నాడు వేసిన స్తంభాలు, కరెంట్ తీగలు, ఇతరత్రా సామాగ్రి పురాతనమవడంతో లోడ్ పెరగడం వలన అడ్డూ అదుపు లేకుండా ట్రిప్ అవుతుంది. తమ్మడపల్లి సబ్‌స్టేషన్ ప్రారంభమైనట్లయితే అజిలాపురం, నర్సింహాపురం, తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి గ్రామాలకు చెందిన పవర్ ఎరుగండ్లపల్లి ఫీడర్ నుండి తొలగించబడతాయి. మర్రిగూడకు దూరంగా ఉన్న ఈ గ్రామాల కోసం తిరుగండ్లపల్లి శివారులోని సర్వే నెంబర్ 92లో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఎకరం భూమిని కూడా సేకరించారు. మండలంలో ఈ యాసంగి సీజన్‌లో 5230 ఎకరాల్లో వరి పంటను సాగు



చేశారు. విద్యుత్ కోతల కారణంగా వరి పంట దెబ్బతింటుందని సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అలసత్వం, ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగు చేసిన యాసంగి వరి పంట విద్యుత్ సమస్యతో దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణం చొరవ తీసుకుని సబ్‌స్టేషన ప్రారంభించాలని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరుతున్నారు.

# అకాల వర్షానికి ఇల్లుకూలిపోయిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**చండూరు,4ఏప్రిల్, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటిలో గల రాజీవ్ కాలనీలో తిరందాసు వెంకటేశం ఇల్లు సోమవారం కురిసిన వడగండ్ల అకాల వర్షంతో ఇంటపైకప్పు పూర్తిగా లేచిపోయి విద్యుత్ తీగలపైపడ్డాయి. దీంతో నిలువ నీడలేక వెంకటేశం దిక్కుతోచని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఏ సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయాలని, అన్నివిదాల ఆదుకుంటామని ఆయన వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజి ఎంపి రాజయ్య,మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్, కల్లెట్ల మారయ్య, సోము లింగస్వామి, కర్నాటి శ్రీనివాసులు, అనంత నరసింహ, రాపోలు వెంకటేశం, సాగర్‌రెడ్డి,బొమ్మకంటి శేఖర్, దేవా, తదితరులు ఉన్నారు.

# బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చండూరు,4ఏప్రిల్, ప్రభాతవార్త:**

సోమవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు మండలంలోని పలు కుంటుంబాల ఇళ్లు దెబ్బతిన్నాయి.వానకు ఇండ్లు కూలిన బాధిత కుటుంబాలకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపాలిటీలోని పలు బాదిత కుటుంబాలకు తక్షణ సహాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, అనంత మంగమ్మ, చంద్రశేఖర్, ఐతరాజు మల్లేష్,దర్శనం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు హిందీ పరీక్షకు 60 మంది గైర్హాజరు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పటిష్ట బందోబస్తు మధ్యన నిర్వహించారు. దీంతో ఉదయం 8 గంటల నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఐదు నిమిషాల నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు ఉరుకుల పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. హిందీ పరీక్షకు 19238 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 19179 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీకి ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ఇద్దరు పరీక్ష రాశారు. మొత్తం 60 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్‌లో 59 మంది విద్యార్థులు సప్లిమెంటరీలో ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. సిట్టింగ్ సా గ్వాడ్, ఫ్లయింగ్ సా గ్వాడ్ బృందాలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షను పర్యవేక్షించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బూగుప్తా, భాస్కర్‌రావులు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగును గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రంగయ్యగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి అందత్వ నివారణకు కంటి వెలుగు ద్వారా మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోగరుకళావతి లింగయ్య, డాక్టర్ బిందు, పీఏసీయస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, మాజీ సర్పంచ్ దారావత్ లింగనాయక్, పంచాయితీ కార్యదర్శి సోమయ్య, అంగన్వాడీ టీచర్స్ అరుణ, జానకి, ఎచ్ఈఓ శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ ప్రహారీ గోడకు శంకుస్థాపన

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన దాతలు కీశే రౌతు రాజేశ్వరరావు కుమారులు రౌతు నరసింహారావు, రౌతు ప్రభాకర్‌రావు, 11 కుంటల స్థలాన్ని ఆలయ నిర్మాణానికి విరాళంగా అందించగా నిర్మించిన రామాలయం చుట్టూ ప్రహారీ గోడనిర్మాణానికి దాత రౌతు ప్రభాకర్ నాలుగు లక్షల రూపాయలు అందించగా ఉపసర్పంచ్ పేర్ల లింగయ్య ప్రహారీ గోడ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయ ప్రహారీ గోడ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. అదేవిధంగా రౌతు చిన వెంకట్‌రావు, చిన అప్పారావు, కుటుంబ సభ్యులు రెండు గుంటల స్థలం విరాళంగా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు పేర్ల లింగయ్య, నాయకులు రౌతులింగారావు,



మదూరి గోవర్ధనచారి, చలగుంట్ల నరసింహారావు, రౌతు రాము, గ్రామ పెద్దలు గోగుల గోపయ్య, గోల కృష్ణ, ప్రవీణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పనిచేసే ప్రభుత్వం: ఎంపీపీ నెమ్మాది బిక్షం

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేసే ప్రబుత్వమని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అద్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో చర్చించి తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. అనంతారం, పొట్లపహాడ్, మాచారం గ్రామాల్లో మహిళ పొదుపు సంఘాల ద్వారా మహిళలు తీసుకున్న రుణాలు చెల్లించకపోవడం కోటి రూపాయలు మొండి బకాయిలు కింద ఉన్నాయని వాటి వసూళ్లకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని ఏపీఎం అజయ్ నాయక్ కోరారు. బకాయి ఉన్నవారు వెంటనే చెల్లించి మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీపీ తెలిపారు. అనంతరం అవార్డులు పొందుకున్న సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్,



పీఏసీఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంఆర్ఐ మట్టయ్య, ఏఓ కృష్ణ సందీప్, ఎంఈఓ నకిరేకంటి రవి, ఇంచార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, ఎపీఎం అజయ్‌నాయక్, ఏపీఓ రవి, వివిధ శాఖల ఏఈలు గోపినాయక్, లింగయ్య, శ్రీనివాస్, జగన్ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మోతె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ నినాదంతో రాష్ట్ర ఓబీసీ కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ ఓబీసీ కమిషన్ ఏర్పాటు చేసి దానికి రాజ్యాంగ బద్దత కల్పించిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని, మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించిన మొట్టమొదటి ప్రధాన మోడీ అని, ఈ తొమ్మిది సంవత్సరాలలో సాధించిన విజయాలను, బీసీల కోసం చేపట్టిన కార్యక్రమాలు వివరిస్తూ ఈ నెల 6 నుండి 14 వరకు ఇంటింటికి కరపత్రం పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కోఆర్డినేటర్స్ మునగాల శ్రీనివాస్, దేవరశెట్టి సత్యనారాయణ, మోతే మండల ఓబీసీ అధ్యక్షులు బొంత వెంకటేశ్వర్లు, ఓబీసీ మండల కోఆర్డినేటర్ గంగరబోయిన మహేష్, కాటేపల్లి నరేష్, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్‌రావు, ఆర్‌టీసీ జిల్లా కన్వీనర్ కోండ్లే రవికుమార్, మోడీ మండల బీజేపీ అద్యక్షులు శ్రీను నాయక్, దర్మారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు ఉప్పల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వడ్రంగి పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం గ్రామశాఖ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మండలోజు శ్రీనివాసచారి, నూతన అధ్యక్షుడిగా అనుముల లక్ష్మయ్యచారి, ఉపాధ్యక్షులుగా అనుముల నర్సింహచారి, కంచర్ల నారాయణచారి, ప్రధాన కార్యదర్శిగా అనుముల రాజు చారి, కోశాధికారిగా మండలోజు బ్రహ్మచారి, సహాయ కార్యదర్శిగా వెల్లంకి విజయ్‌కుమార్, మహిళా సహాయ కార్యదర్శిగా అనుముల అనసూయ, యువజన కార్యదర్శిగా వెల్లంకి ప్రేమ్‌కుమార్‌వారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. వడ్రంగి పనిచేసే వారిని ప్రోత్సహించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అనుముల శ్రీనివాస్, మండలోజు బ్రహ్మచారి, వెల్లంకి లక్ష్మణాచారి, వెల్లంకి జగదీశ్వర్, అనుముల విశ్వరూపం, మండలోజు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం

**చిట్యాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని నార్కెట్‌పల్లి సీఐ శివరాంరెడ్డి, చిట్యాల ఎస్ఐ ఎన్. ధర్మలు హెచ్చరించారు. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. చిట్యాల కూడలిలో తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలను డ్రైవింగ్ చేయవద్దని వారు హెచ్చరించారు.

# బంజారా భవనానికి రెండు కోట్ల నిధులు మంజూరు పట్ల హర్షం

**అర్వపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

తుంగతుర్తి నియోజకవర్గంలో గిరిజన బంజారా భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రులు సత్యవతి రాథోడ్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ రేణుక

**అర్వపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాల నర్సయ్య, ఉపసర్పంచ్ బాసాని భద్రమ్మ, గ్రామశాఖ అద్యక్షులు మిత్ర సంతోష్, డాక్టర్ మణిరత్నం, సీహెఛ్ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్ అత్మూరి వేణు, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్సు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీపీఎస్ పాఠశాలలో రెండవ రోజు జరిగిన పదవ తరగతి హిందీ పరీక్షకు రెండు సెంటర్లలో విద్యార్థులు 289 మందికి అందరు హాజరైనట్లు ఎంఈఓ రవి తెలిపారు. కాగా రాష్ట్ర పరిశీలకులు రమణకుమార్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఎర్రం శెట్టి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ రెండు సెంటర్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపడెంట్లు మైలవరపు వెంకన్న, గోలి శ్రీనివాస్, ఇన్విజిలేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరయ్యలేని లోటు కుటుంబానికి తీరనిలోటు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గద్దల వెంకన్న తండ్రి గద్దల వీరయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన మృత దేహానికి మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దంతల వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, గ్రామ ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

**మోతె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నా గయ్యగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్యాన్ లేకపో వడంతో చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలు సుకుని నాయిని వెంకన్న ప్యాన్‌ను విత రణగా అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మీకి అందజేశారు. ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా భవనానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం

**నూతనకల్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):**

తుంగతుర్తి నియోజకవర్గంలో గిరిజన బంజారా భవన నిర్మాణానికై రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, సజ్జనాయక్, బంజారా సర్పంచులు శంకర్‌నాయక్, నరసింహానాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, గిరిజన నాయకులు సురేందర్‌నాయక్, నాగు నాయక్, దామోదర్‌నాయక్, రమేస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే అండర్‌పాస్ కోసం ఐదవవ రోజు దీక్ష

**ఆలేరు, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):**



ఆలేరు రైల్వే అండర్‌పాస్ అసంపూర్తి నిర్మాణ సాధనకై బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష ఐదవ రోజు చేపట్టారు. మంగళవారం దీక్షలో పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం బాలరాజు, ఉపాధ్యక్షులు ఎలాగందుల రమేష్, బీజేవైఎం నాయకులు కటకం వెంకటేష్‌లకు దీక్షలో పాల్గొన్న అడర్‌పాస్ సాధన కోఆర్డినేటర్ బందెల సుభాష్ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ పూలమాల వేసి దీక్షకు స్వాగతం పలికారు. ఈ దీక్షలో నాయకులు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంగు భూపతి, తునికి దశరథ, ప్రధాన కార్యదర్శి పులిపాలుపుల మహేష్, జెట్టా సిద్దులు, కల్లెం రాజు, పగడాల శ్రీనివాస్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పెరపు ఆనంద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి: శ్రీధర్‌రెడ్డి

**త్రిపురారం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో పార్టీ నాయకులు దామర సంతోష్ అధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శ్రీధర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించినట్లు మండల అధ్యక్షులు నరిసింగ్ యాదగిరిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఏసిని ఢీ కొట్టిన డిసిఎం - కూలీలకు గాయాలు

**మఠంపల్లి ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**



మండలంలోని పెదవీడు వద్ద కూలీలతో వెళుతున్న టాటా ఏసిని డిసిఎం ఢీ కొనడంతో ఆటోబోల్తా పడి పలువురి కి గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని పెదవీడు వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ మండలం అమరవరంకు చెందిన మిరప కాయల కూలీలు టాటాఏసిలో ఉదయం మట్టపల్లి మీదుగా ఆం ధ్రా ప్రాంతానికి మిరపకాయలు కోసేందుకు వెళుతుండగా పెదవీడు సమీపంలో హుజూర్‌నగర్‌వైపు వస్తున్న డిసిఎం ఆటోను ఢీ కొనడంతో ఆటో బోల్తాపడింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

# గౌడ సంఘం గుర్తింపు కార్డులు అందజేత

**నూతనకల్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని గౌడ సంఘ దేవాలయం కంఠమహేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం గౌడ సంఘం గుర్తింపు కార్డులను ఆ సంఘం



అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని గౌడ సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న సమాచారం అందజేసినట్లయితే వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు బండపల్లి శ్రీనివాస్‌గౌడ్, గుణగంటి మల్లయ్య, మొగుళ్ల రవి, బత్తిని వెంకటేష్, ముత్యం ప్రసాద్, మారగాని వెంకటయ్య, పూజల సైదులు, తాళ్లపల్లి మహేష్, చలమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ ఇంట్లో చోరి

## -ఐదు తులాల బంగారం..8 తులాల వెండి అపహరణ

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**



రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు, ఒన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీ 6వ వార్డులోని సుభాష్‌నగర్‌లో రిటైర్డ్ కానిస్టేబుల్ విజయనగరం వెంకటేశ్వర్లు దంపతులు నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లు వైద్య పరీక్షల నిమిత్తం గత పది రోజుల క్రితం ఇంటికి తాళం హైద్రాబాద్‌కు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి తాళాలు పగలగొట్టిన దుండగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం, 8 తులాల వెండి అభరణాలను చోరి చేశారు. చోరి విషయమై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటన స్థలంలో ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్, క్లూస్‌టీమ్ పోలీసులు వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# తెలంగాణ విభజన హామీలు అమలు చేయాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్




**హుజూర్‌నగర్ ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**

విభజన హామీలు అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14నుండి మే14 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తుందని ఆరోపించారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలైన ఈడి, సిబిఐలాంటి సంస్థలను కూడా దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేయించి రాజకీయంగా దెబ్బతీస్తున్నాయన్నారు. రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జక్కుల శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.

# బియ్యంతో పాటు 12 రకాల సరుకులు ఇవ్వాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**

రేషన్ దుకాణాలలో బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులను రాయితీపై అందించాలని మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల మల్లేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 10 కిలోల చొప్పున నాణ్యతతో కూడిన సన్నబియ్యం అందించాలన్నారు. వంట గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పేదలకు రాయితీపై అందించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు రేషన్ దుకాణాలలో నిత్యావసర సరుకులు రాయితీపై ఇచ్చామని తెలిపారు. పేదల సమస్యలు పరిష్కరించేది, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రెస్ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.

# కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**దేవరకొండ,4ఏప్రిల్, (ప్రభాతవార్త):**

మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో మంగళవారం కంటివెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ లోకసాని రజని శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కంటివెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ యువజన జెఎసి జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్, డాక్టర్ మల్లేష్, హరి, భువనేశ్వరి, హెచ్ఈవో బ్రహ్మచారి, గ్రామ పంచాయితి కార్యదర్శి అనిత, ఏఎన్ఎం చంద్రకళ, వార్డు మెంబర్లు , అంగన్వాడి టీచర్,ఆశావర్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**

ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజిపై దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగంపల్లి శ్యాంసుందర్, జిల్లా గౌరవాధ్యక్షులు సింది ఆంజనేయులు డిమాండ్ చేశారు. చెట్టిపల్లిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ఆరె కుల సంఘం ఆధ్వర్య ంలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరె కుల సంక్షేమం కోసం నిరంతర ం కృషి చేస్తున్న శివాజీపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మురాల రామలింగస్వామి, కార్యదర్శి నాగంపల్లి కిషోర్, ప్రచార కార్యదర్శులు లడే శ్రీనివాస్, మురాల తిరుమలయ్య, మురాల శ్రీనివాస్, మోకిడి వీరస్వామి, మురాల గోపయ్య, మురాల శివ, మోకిడి వినయ్‌కుమార్, మురాల శేఖర్, సప్పిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

**అడవిదేవులపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

మండలాభివృద్ధికి ప్రతి ఒక్క శాఖ అధికారులు కష్టించి పనిచేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదిక నందు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వేసవికాలంలో మండల ప్రజలకు తాగునీటి సమస్య, కరెంటు కోతలు లేకుండా చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మండలంలోని ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూముల సర్వేను త్వరగా పూర్తిచేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కోరారు. అడవిదేవులపల్లి నుండి బాలేన్నపల్లి గ్రామానికి రూ.4 కోట్ల 5 లక్షలు, తుల్సాయిపాలెం నుండి తాటిచెట్టుతండ గ్రామానికి రూ.2 కోట్ల 52 లక్షలు, ఉల్సాయిపాలెం నుండి బంగారుగడ్డతండా గ్రామానికి రూ.1 కోటి 35 లక్షలు, బంగారుకుంటతండా నుండి చింతచెట్టు తండ వరకు రూ.1 కోటి 80 లక్షల నిధులతో బిటి రోడ్డు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. కొత్తగా మంజూరైన సిసి రోడ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని పంచాయితీరాజ్ డివిజన్ ఇంజనీర్‌ను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి శాఖ మీద కొన్ని కోట్ల రూపాయల నిధులను వెచ్చిందని, ఆ నిధులను



అధికారులు ప్రజల అవసరాల గురించి అంచనాలు తయారు చేసి మంజూరు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిపి బాలాజీనాయక్, జడ్‌పిటిసి సేవా, వైస్ ఎంపిపి కూరాకుల మల్లీశ్వరి గోపీనాథ్, తహసిల్దార్ రఘు, ఎంపిడివో షరీఫ్, మండల విద్యాధికారి ఉపేందర్, పంచాయితీరాజ్ శాఖాధికారి సతీష్, ఆర్‌అండ్‌బి ఏఈ మనోహర్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి సంపత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, ఎంపివో లలిత, ఏపిఎం ఝూనీస్, టిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్య దర్శి కుర్ర శ్రీను, సర్పంచ్‌లు పకీరా, ఆయా గ్రామ సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

**మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

హరితహారంలో నాటి మొక్కలను పంపిణీ చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన వనసర్సీలు అయా గ్రామాల లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉండాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని ధీరావత్‌తండా, బల్లునాయక్‌తండా, సీత్యాతండా, టీక్యాతండా గ్రామాల్లోని వనసర్సీలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు వాటికి నీళ్లుపోయడంతో పాటు చనిపోయిన మొక్కల స్థానంలో వందశాతం నాణ్యమైన మొక్కలను పెంచాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రత, పాసింజర్ ప్రత్యేక దృష్టి సారించి తడిపొడి చెత్తలను వేరువేరుగా సేకరించి వర్మీ, నాడెం కంపోస్టు షెడ్‌లో వాటిని వేరు చేసి తడి చెత్తలో పొత



బస్తాలపై నీళ్లు చల్లి వానసాములు సహకారంతో వర్మి కంపోస్టు ఎరువు తయారయ్యేల చూడాలన్నారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, సర్పంచ్ వెంకట్రాం, పంపచాయతీ కార్యదర్శులు మంద రమేష్, శివ, ఫీల్‌అసిస్టెంట్లు తదితరులున్నారు.

# బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపేంత వరకు కాంగ్రెస్ పోరాటం అగదు

## -జోడోయాత్రను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిరంకుశ, నియంత్రతత్వ, ప్రజావ్యతిరేక బిఅర్ఎస్ ప్రభుతాన్ని గద్దెదింపేంత వరకు ఒక కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర స్ఫూర్తితో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన హాత్‌సేహాత్ జోడోయాత్ర కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రముఖ సామాజికవేత్త, మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) చేపడుతున్న యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుండి భారీ స్పందన వస్తున్నట్లు తెలిపారు. యాత్రలో భాగంగా మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల్లో 152 కి.మీ.చేపట్టిన యాత్రను కొనసాగింపుగా ఈనెల 9న యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యాత్ర విజయవంతం కావాలంటూ మంగళవారం మండలంలోని తడకమళ్ల గ్రామంలో లింగమంతులస్వామి, వేణుగోపాలస్వామి అలయాల వద్ద పార్టీ



కార్యకర్తలతో కలిసి దేవునికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్అర్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక శక్తులను ఏకం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ఈ యాత్రకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలో ఒకరు గైర్హాజర్

**త్రిపురారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200మంది విద్యార్థులకు గాను 199మంది విద్యార్థులు హిందీ పరీక్షకు హాజరైనట్లు ఎంఇఓ బాలాజీనాయక్ తెలిపారు. అదే విధంగా కంపసాగర్ అదర్శ పాఠశాలను పరీక్షా కేంద్రంలో 167/167 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అయన తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా పోలీస్ తదితర శాఖల సహకారంతో పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు పరీక్ష విధుల్లో పాల్గొనే సిబ్బంది పరీక్షల సమయంలో సెల్‌ఫోన్ల వినియోగాన్ని నిషేదించినట్లు తెలిపారు. అదే విధంగా అయా పరీక్షా కేంద్రాలను హాలియా సిఐ గాంధీనాయక్, ఎస్ఐ గుండు శోభన్‌బాబులు పరిశీలించారు.

# సైదులు కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటాం: చంద్రారెడ్డి

**త్రిపురారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

మండలంలోని రాగడప గ్రామానికి చెందిన రేలా సైదయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అయన మృతదేహాన్ని మంగళవారం నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌తో కలిసి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామన్నారు. అయన వెంట మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, మాజీ ఎంపిటిసి సైదులు, మాజీ సర్పంచ్ రేవూరి కోటయ్య, నాయకులు కలకొండ వెంకటేశ్వర్లులున్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ ఎంపిడిఓకు వినతి

**శ్రీకొండమల్లేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మండల పరిధిలోని దొనియాల గ్రామ పంచాయితీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎంపిడిఓ కార్యాలయంలో ఎండిపో బాలరాజరెడ్డికి దొనియాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దొనియాల గ్రామ పంచాయితీలో గతవారం రోజులుగా మిషన్ భగీరథ మంచినీరు రావడం లేదని వాపోయారు. దీంతోపాటు గ్రామంలో వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో రాత్రి పూట బయటకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. స్థానిక సర్పంచ్ స్థానికంగా ఉండకపోవడంతో గ్రామంలో గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి రమావత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనునాయక్, రమావత్ బీంసింగ్ నాయక్, పంచాయితీ కార్యదర్శి రేణుక, వార్డు సభ్యులు శక్రునాయక్, తార, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కొంంమల్లేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని గన్యానాయక్ తండా గ్రామపంచాయితీలో కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే కంటి అద్దాలు, మందులు తీసుకోవాలని అన్నారు. అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని పేదలకు కంటి వెలుగు శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమావత్ రాములు నాయక్, ఎంపిటిసి రమావత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ శ్రీనునాయక్, పంచాయితీ కార్యదర్శి రేణుక, వార్డు సభ్యులు శక్రునాయక్, తార, గ్రామస్థులు తదితరులున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తెలిపారు. మండల పరిధిలోని వాగునుంచి మంగళవారం రెండు ట్రాక్టర్లలో ఇసుకను తోడి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుక ట్రాక్టర్లను కుక్కడం వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న కుక్కడం గ్రామానికి చెందిన గుడుగుండ్ల శ్రీనివాస్‌తో పాటు బొమ్మకల్లు గ్రామానికి చెందిన బొమ్మకంటి హరీష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని జాలుబాయితండాలో మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్యా నాగ(48) రోజు మాదిరిగానే చేపలకు తండా శివారులోని ఉన్న జింజిరాల కుంటకు సోమవారం రాత్రి వెళ్లాడు. ఈక్రమంలో ఇంటికి రాకపోవడంతో సదరు కుటుంబ సభ్యులు కుంట వైపు వెళ్లగా అక్కడ శవమై కనిపించాడు. కాగా మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ



# పేదల సొంత ఇంటి కల నెరవేరింది: ప్రభుత్వ విప్ గొంగిడి



**ఆలేరు, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలనలో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని, అందులో భాగంగానే పేద ప్రజలకు సొంతింటి కలలు నిజం చేస్తూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వడం దేశ చరిత్రలోనే గర్వించదగ్గ విషయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మున్సిపాలిటి కేంద్రంలో స్థానిక డబుల్ బెడ్ రూమ్ ఆవరణలో భారీ పోలీస్ బందోబస్తుతో ఏర్పాటు చేసిన లబ్దిదారులను లిస్ట్‌లో వున్నా వారిని మాత్రమే లోనికి పంపారు. మిగతావారిని అక్కడి నుండి తరలించారు. అనంతరం ముఖ్యఅతిథి ఎమ్మెల్యే హాజరై లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశామని ముందుగా దరఖాస్తులు 520 రాగ తాహశీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆరుదపాలుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి 64 మందిని గుర్తించి అర్హులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు. ప్రజలు అందరూ అభివృద్ధిలో భాగ్యసాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, నర్సింహులు, దాసి సంతోష్, ఆడెపు బాలస్వామి, పంతం కృష్ణ, కుందే సంపత్, జంపాల దశరథ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, జింకల రామకృష్ణ, పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిగరేట్ కోసం వచ్చి..పుస్తెలతాడు లాక్కెళ్లిండ్రు

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త**

కిరాణ షాపును నడుపుతున్న మహిళ మెడ నుండి పుస్తెలతాడును బలవంతంగా లాక్కెళ్లిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెం బైపాస్‌రోడ్డు వద్దగల శ్రీనిధికాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితురాలు వెల్లడించిన వివరాల ప్రకారం..స్థానిక శ్రీనిధికాలనీలో నివాసముండే చిర్ర శ్రీలక్ష్మి ఇక్కడే కిరాణం షాపు నడిపిస్తోంది. కాగా ఇదే షాపుకు గత మూడ్రోజులుగా వస్తున్న ఓ ముగ్గురు వ్యక్తుల్లో ఒకరూ మంగళవారం సిగరేట్ కావాలని అడిగారు. సదరు కిరాణషాపు మహిళ సిగరేట్ ఇచ్చేందుకు లోపలకి వెళ్ళ ఒడగా ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని యూనికాన్ బైక్‌పై పరారయ్యారని తెలిపారు. సదరు వ్యక్తులు మేము సెంట్రింగ్ పనిచేస్తున్నట్లు బాధితురాలు చెప్పింది. ఇదే విషయమై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, టూటౌన్ సిఐ నర్సింహ్మరావుతో కలిసి ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. వారి వెంట ఎస్ఐ సైదిరెడ్డి ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త**

పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లి, అలగడప గ్రామాల్లో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరాలు మంగళవారంతో ముగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి ముఖ్యఅతిథిగా హాజరై జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్‌రామ్ కుల వివక్షతను తొలగించడంతో పాటు పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ సమయంలో చేసిన సేవలను కొనియాడారు. ఎన్ఎస్ఎస్




వాలంటీర్లు జాతీయ భావం పెంపొందించుకోవడంతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. యాద్గార్‌పల్లి, అలగడప గ్రామాల్లో వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామస్తును చైతన్యపరిచిన తీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్‌ముదిరాజ్, ఎంపిటిసి వెంకటమ్మ, కార్యదర్శి బంటు విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రో గ్రాం అఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు కట్టుదిట్టం 99.7 శాతం హాజరు

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**

పదవ తరగతి వార్షిక పరీక్షలు మండలమంతటా కట్టుదిట్టంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలలో 99.7 శాతం విద్యార్థులు హాజరయ్యారు. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 200/200, ఎస్‌పిఆర్ పాఠశాలలో 230/228, శ్రీచేతన పాఠశాలలో 139/139, అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 82/82, వెల్లెంల జిల్లా పరిషత్ పాఠశాలలో 100/100 విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 751 మంది విద్యార్థులకు గాను 749 మంది పరీక్ష వ్రాసారు. పరీక్షా సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆసరా లేని వృద్ధులకు, అనాథ పిల్లలకు మనం సేవలందించి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు.

# గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

## సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,4ఏప్రిల్, (ప్రభాతవార్త):** గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్యలు పెరిగిపోయాయని , వాటిని పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పలుమార్లు ఆయా విద్యుత్ అధికారులకుచెప్పినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. గ్రామాలలో నూతన విద్యుత్ లైన్ల నిర్మాణం,అసంపూర్తిగా ఉన్న విద్యుత్ లైన్ల నిర్మాణం,ట్రాన్స్‌పార్మర్ల మంజూరు,తదితర పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో విధులకు హాజరై రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉండవద్దని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులతీరు మార్చుకోవాలని హెచ్చరించారు. తండాలో త్రీఫేస్ పనులు పూర్తి చేయాలన్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమావేశంలో ఎంపిపిలు మాదవరం సునీత జనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసిలు మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రమావత్ దస్రు , దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,ముత్యాల సర్వయ్య, రాజినేని వెంకటేశ్వర్‌రావు, వల్లపురెడ్డి ,కేసాని లింగారెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి , యుగంధర్‌రెడ్డి, అంజిరెడ్డి, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన నూతలకు కృతజ్ఞతతో పాలాభిషేకం

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**



తమ గ్రామంలో ఎప్పటినుండో రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని కోటి రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేయించినందుకు గాను ప్రజాహృదయ నాయకులకు గ్రామస్తులు పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామం నుండి చిప్పలపల్లి ఎస్సీ కాలనీ వరకు కోటి రూపాయలతో బిటి రోడ్డు మంజూరైన సందర్భంగా రోడ్డు మంజూరు చేయించిన ప్రియతమ నాయకులైన జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ,ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిదలకు కృతజ్ఞతలు తెలుపుతూ రైతు బంధు జిల్లా డైరెక్టర్ బండ అమృతారెడ్డి ఆధ్వర్యంలో చిప్పలపల్లి గ్రామస్తులు వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నో ఏళ్ళుగా గ్రామ ప్రజలు కంటున్న కల సాకారమవుతుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేశ్ కుమార్, పాటి వెంకట్ రెడ్డి, పర్వతాలు, స్వామి, ఎల్లేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**



కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మమ్మకు రూ.2.5లక్షలు, రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎమ్.శివ తేజకు రూ.1.5లక్షల విలువ చేసే ఎల్‌ఓసి చెక్కులను అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించి నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పూర్తి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చౌడంపల్లి గ్రామంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాలలో అని మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కూడా వేగిరమైన అభివృద్ధి కనబడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కిషోర బాలికలకు పోషకాహారం ఎంతో ముఖ్యం

**నార్కట్‌పల్లి, ఎప్రిల్ 4 (ప్రభాతవార్త**



కిషోర బాలికలకు పోషకాహారం, వ్యక్తి గత పరిశుభ్రత, రక్త హీనత వల్ల నష్టాలు తదితర అంశాలపట్ల పూర్తి అవగాహన ఉండి వారు పాటించవలసిన ముఖ్యమైన విషయాలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా వివరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి అన్నారు. నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి సెక్టార్ అక్కెనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థినులతో మాట్లాడి పోషకాహార విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం బాలికల్లో రక్తహీనతను గుర్తించడానికి హెల్త్ పిహెచ్ ఎన్ఎస్ విజయ ఆధ్వర్యంలో బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు , ఏఎన్ఎమ్, ఆశాలు కవిత, పద్మ, మంగమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## 238వ రోజుకు చేరుకున్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 238వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. చల్లూరి చిన్న పోచయ్య, కళ్ళెం బిక్షపతి, శ్యామల భాస్కర్, నల్ల నగేష్, బోగ వెంకటయ్య, కలకుంట్ల కొమురయ్య, గోలికిరణ్ బొమ్మ నరేస్, బల్లనరహరి, గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్ధిరాములు, కుందనపలిల రాజు, లెల్లెపటి పాపిరెడ్డి, బందెల యాదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, ఎస్‌కే.హుసేన్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జేఏసీ) అఖిలపక్ష నాయెకులు పాల్గొన్నారు.

## గిరిజనులను అవమానపరిచిన ఎమ్మెల్యేలు

### -లాంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో బంజారా భవానికి భూమి, నిధులు కేటాయించడం జరిగింది కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గంలో భూమి కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయమని స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి గిరిజనులపై చిన్న చూపు ఎందుకని, ఎందుకు ఇలా అవమాన పరుస్తున్నారన్నారని వాపోయారు. తమ ఓటు కావాలనే కానీ ఆత్మ గౌరవానికి ప్రతికైనటువంటి బంజారా భవాని అడిగితే ఇవ్వకపోవడం దీనికి గిరిజన వ్యతిరేక నిదర్శనం అని తెలుస్తుందన్నారు. భవన నిర్మాణం చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకటేష్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పరీక్షా కేంద్రంలో పర్మినెంట్ సిట్టింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో మంగళవారం నుండి అన్ని పరీక్షలకు పర్మినెంట్‌గా సిట్టింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటు చేశారు. మంగళవారం రెండో రోజు హిందీ పరీక్ష నిర్వహణ సమయంలో రాజాపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఇప్ప వెంకటయ్య, గురుకుల పాఠశాలలో పెంటపర్తి మాధవరెడ్డి, రఘునాథపురం పరీక్షా కేంద్రంలో గవ్వల రాములు సిట్టింగ్ స్క్వాడ్లుగా వ్యవహరిస్తారని అధికారులు చెప్పారు. బుధవారం జోసఫ్ శేఖర్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం రఘునాథపురం, రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. హిందీ పరీక్షకు ముగ్గురు సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు ఉన్నారని అధికారులు చెప్పారు.

## కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూరు మండల కేంద్రములో ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, మండల నాయకులు రేగు చంద్రయ్య, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుట గ్రామంలో మరణించిన రావుల నర్సయ్యకి మంగళవారం నివాళులు అర్పించి, కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఎల్బీనగర్ అసెంబ్లీ ప్రభారి ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఐరేని శ్రీధర్, బూత్ అధ్యక్షులు బండి సిద్ధులు, కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల శ్రీను, బూరుగు రాంరెడ్డి పబ్బోజు శ్రీధర్, సిల్వర్ ఆంజనేయులు, రేగొండ మాధవులు, గవ్వల వీరేశం, బండి శ్రీశైలం, బుడిగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

రాజాపేట ప్రభాతవార్త:



ఈనెల 8వ తేదీన రాజాపేట క్లస్టర్ మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళణం విజయవంతం కోసం మంగళవారం రాజాపేట గెస్ట్‌హౌస్‌లో రాజాపేట క్లస్టర్ ఇంచార్జ్ అర్కాల గాల్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నాగిర్టి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా 8వ తేదీ రోజున భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

తిప్పర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. తిప్పర్తి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో జిల్లా పరిషత్ హై స్కూల్ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, టాయిలేట్లు, విద్యుత్, ఫర్నిచర్ ఇతర సౌకర్యాలు ఉన్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయిర్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇన్విజిలేటర్‌లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు వుండేలా చూడాలని ఆదేశించారు.

## మండలంలోని పలు గ్రామాలలో భారీ వర్షాలు

గుర్రంపోడ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

గుర్రంపోడ్ మండలంలోని గ్రామాలలో ఈదురు గాలులు, వడగండ్ల వానతో నల్లగొండ నుండి దేవరకొండ రోడ్డు మార్గంలో చెట్లు మరియు విద్యుత్ స్తంబాలు కూలడం, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలడం, రేకుల షెడ్డులు నేలమట్టం అవడం, కొప్పోలు గ్రామంలో రెండు గేదలు మరణించడం జరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కండ్లముందు ఇలా ఈదురు గాలులతో వడగండ్ల వానతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం నుండి నష్టపోయిన వారికి తక్షణమే సహాయచర్యలు చేపట్టాలని ఆర్డీవోని గ్రామ పెద్దలు కోరారు.

## ఆరోగ్య మహిళా కేంద్రాల సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలి :

### : అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



ఆరోగ్య మహిళా కేంద్రాల్లో అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో ప్రతి మహిళకు తెలిసేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఆయన సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరుపై మెడికల్ ఆఫీసర్ డా॥యాదగిరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రంలో థైరాయిడ్, షుగర్, మూత్ర పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్, మూత్ర నాళ సంబంధిత పరీక్షలతో సహా నిర్దేశించిన అన్ని రకాల వైద్య పరీక్షలు చేయనుండగా, ప్రతి మంగళవారం దాదాపు వంద మంది మహిళలకు పరీక్షలకు వస్తునటన్లు వైద్యాధికారి తెలిపారు. వేసవి దృష్ట్యా పరీక్షల నిమిత్తం వచ్చే మహిళల కోసం అదనంగా టెంట్, మంచినీరు ఏర్పాట్లు నిర్వహించాలని, అలాగే ప్రతి మంగళవారం నాడు మహిళలకు ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలపై గ్రామాల్లో ప్రతి మహిళలకు తెలిసేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక తివారీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, వైద్యాధికారి వైద్యాధికారి డా॥ శిల్పిని, డా॥యామిని, డా॥ఇందిర, వైద్య సిబ్బంది తదితరులున్నారు.



## పంటలను పరిశీలించిన జిల్లా అధికారి

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



మండలంలోని మాలిపురం గ్రామంలో వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వాన ఈదురు గాలుల వలన రైతుల వరి పంట పోలాలు, మామిడి తోటలు దెబ్బతిన్న వివరాలను సేకరించామని చెప్పారు. పూత వివరాలు జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## భీభత్సం సృష్టించిన గాలి ధుమారం

నాగారం 04 ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములతో కూడిన భారీ వర్షం ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. మండల కేంద్రంలో ఎంఆర్ఓ ఆఫీస్ నేమ్ బోర్డు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేమ్ బోర్డు కూలిపోయాయి. ఫణిగిరి స్టేజి వద్ద ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పూర్తిగా ధ్వంసమైంది. వివిధ గ్రామాలలో గాలి ధుమారానికి రేకులు లేచిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

# ఫార్మాకంపెనీ పనులు ఆపివేయాలి

## కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల



సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి చపాల మరయ్య, కంప దుర్గయ్య,కర్నాటి మల్లేశం,బిమగని మల్లేశం, పున్న కిశోర్, రాపోలు సత్తయ్య, పెట్టుగళ్ల అంజయ్య,రమేష్, రాజు ,రాములు,నర్సింహ, శంకర్, కృష్ణ, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

<u>చండూరు/గట్టుపల్,4ఎప్రిల్, ప్రభాతవార్త:</u>
గట్టుపలగ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కంపెనీ యాజమాన్యాన్ని మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష నాయకులు చౌటుప్పల్‌లో ఎమ్మెల్యేను కలిశారు. మంత్రి కెటిఆర్‌ను ఫార్మకంపెనీ పనలు ఆపివేయించాలని అడిగినవెంటనే కలెక్టర్ ద్వారా కంపెనీ యాజమాన్యాన్ని పనులు ఆపివేయాలని ఆదేశాలు జారీ చేశారని,అయినప్పటికి యాజమాన్యం కోర్టు ద్వారా స్టే తీసుకుని తిరిగి పనులు ప్రారంభించారని అఖిలపక్షం నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చరవాణి ద్వారా కంపెనీ యజమాని జక్కర్తి యాదయ్యతో మాట్లాడి కంపెనీ నిర్మాణ పనులు ఆపివేయాలని ఆదేశించారు. ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేసి ప్రజా ఆగ్రహానికి గురికావద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిల కమిటి నాయకులు బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, వెల్మకన్నె

# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాటు పకడ్బందీగా చేయాలి

<u>ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :</u>
యాసంగి 2022 23 రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ధాన్యం కొనుగోళ్లు అన్ని ఏర్పాట్లతో నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ యాసంగి ధాన్యం కొనుగోలుకై ఐకెపి, పి.ఏ.ఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 278 కొనుగోల్లు కేంద్రాల నిర్వాహకులకు సిబ్బందికి మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ యాసంగి 2022 23లో 5,56,803 ఎకరాల్లో వరిసాగు చేయగా 13,72,971 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. ఇందులో 6,72,971 మెట్రిక్ టన్నులు మిల్లర్‌లు, ట్రేడర్‌లు సన్నరకం, ధాన్యం కొనుగోలు, స్థానిక వినియోగంకు పోగా 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. 2021 22 యాసంగిలో 3,27,654 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ చేసినట్లు ఈ సీజన్‌లో ధాన్యం ఎక్కువ మొత్తంలో కొనుగోళ్ళకు వస్తున్నందున తగిన విధంగా కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేసి అన్ని మౌలిక వసతులు, గన్నిలు, టార్పలిన్‌లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, తూకంలో ఎలాంటి తేడా లేకుండా చూడాలని అన్నారు. గత యాసంగి, వానా కాలం సీజన్‌ల కొనుగోళ్ళలో ఎదురైన అనుభవాలను దృష్టిలో వుంచుకొని ఈసారి



కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా కొనుగోలు కేంద్రాలు సక్రమంగా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారులు మండలంలో ధాన్యం కొనుగోలు రైతుల మద్దతు ధర లభించేలా నియమించినట్లు, డివిజన్ స్థాయిలో ఆర్‌డిఓలు డివిజన్ సూపర్వైజర్ అధికారులుగా మండల స్థాయి సూపర్వైజర్ అధికారులుగా, సీనియర్ అధికారులు మానిటర్ చేస్తారని తెలిపారు. ఈసమావేశంలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డి.యం నాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, రవాణా శాఖ అధికారి సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

<u>మఠంపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త</u>
గ్రామీణ ప్రాంతాలలో పేద, మద్యతరగతి పిల్లలకు కార్పోరేట్ స్థాయిలో విద్యనందించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పాఠశాలల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని బక్కమంతులగూడెం గ్రామంలో రూ.70లక్షలతో మన ఊరు మన బడికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో శిధిలావస్థకు చేరిన పాఠశాలల రూపురేఖలు మారిపోయి ఆధునికతవైపు పరుగులు



పెడుతున్నాయని అన్నారు. గత పాలకవర్గా ల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా శిధిలావస్థకు చేరి విద్యార్ధులు పాఠశాలలకు వెళ్లేందుకు అనేక ఇబ్బం దులు పడ్డారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల రక్షణకు శ్రీకారం చుట్టిం దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ, గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పేద, మద్యతరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యనందిస్తున్నారన్నారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు, మనబడి పథకంతో ఈ ఏడాదినుండి ఇంగ్లీష్ మీడియం విద్యతోపాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర ్యం, విద్యుత్, మూత్రశాలు, మరుగుదొడ్లు, కిచిన్‌షెడ్లు, డైనింగ్ హాల్ ్స, ప్రహరీగోడలు, డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటు కోసం లక్షల రూపాయలను విద్యాకమిటి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర ్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపిపి ముడావ త్ పార్వతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



<u>మేళ్ళచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త</u>
స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవములు, లక్ష్మినరసింహస్వామివారి7వ వార్షికోత్సవములు అత్యంత వైభవంగా ప్రారంభమయా ్యయి. విశ్వక్సేనపూజ, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, రుత్విగరణం, అజస్రదీపారాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, వాస్తుహోమం, ధ్వజారోహణ, గరుడ గజ్జె లు,ఆలయబలిహరణ, భజనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రాఘవాచారు ్యలు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయశాస్రి ్త, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి




<u>అర్వపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:</u>
సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఏఎస్ఐ పాండు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీం ఇంచార్జి సూర్యాపేట డీఎస్పీ పరికె నాగభూషణం ఆధ్వర్యంలో అర్వపల్లి ఎస్ఐ అంజిరెడ్డి సహకారంతో కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా, మహిళలు పిల్లల భద్రతలపై పోలీస్ కళా బృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాపర్, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, కానిస్టేబుల్ శివరాం, షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, అర్వపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కానిస్టేబుల్ సురేష్, రమణ, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ ఎండీ శిరీన్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, గురులింగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో మరిన్ని మౌళిక సదుపాయాలను కల్పించాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

<u>బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త</u>
పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు. మంగళవారం బీబీనగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల, కిడ్స్ కింగ్డమ్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఇంకా కొన్ని చోట్ల అదనంగా ఫ్యాన్స్ అవసరముందని, వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని డిఇఓ కె.నారాయణరెడ్డిని ఆదేశించారు. వారి వెంట ఎంపిడిఓ శ్రీవాణి తదితరులున్నారు.